
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## రామనారాయణరెడ్డిని కలిసిన కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని జిల్లా కలెక్టర్ ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం ఉదయం నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన కలెక్టర్ ఆనంద్‌తో మంత్రి ఆనం పలు విషయాలపై చర్చించారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మంత్రికి కలెక్టర్ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వేగవంతం చేసి ప్రజలకు త్వరగా చేరువయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు మంత్రి సూచించారు. జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్ళడానికి కృషి చేయాలని కోరారు. జిల్లాలో పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలు, పెండింగ్ పనులు, సోమశిల ప్రాజెక్టు సంబంధిత పనులు, ఆత్మకూరు నియోజకవర్గంలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించారు. ప్రధానంగా విద్యారంగంలో రానున్న నూతన విధానాలపై చర్చించారు. ఈ సందర్భంగా సోమశిల ప్రాజెక్టు చైర్మన్ కేశవ చౌదరి, జిల్లా కలెక్టర్‌ను శాలువాతో సన్మానించారు.

## రీ సర్వేకు రైతులు సహకరించాలి



**కోవూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** కోవూరు మండలం కోవూరు పంచాయతీలో జరుగుతున్న రీ సర్వే కార్యక్రమాన్ని బుధవారం నెల్లూరు ఆర్డీవో నాగ సంతోష్ అనూష ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రీ సర్వే కార్యక్రమాన్ని నిశిత పరిశీలన చేపట్టారు. ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వే కార్యక్రమా నికి రైతులు పూర్తిస్థాయిలో సహకరించి తమ భూములకు సంబంధించిన సమస్యలు ఉంటే ఈ సందర్భంగా వాటిని పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం కోవూరు పంచాయతీ పరిధిలోని నందలగుంటలో జరుగుతున్న ఈ క్రాప్ నమోదును ఆమె ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు తాము సాగు చేసిన పంటను ఈ క్రాప్‌లో నమోదు చేసుకోవడం వలన వారికి అనేక ఉపయోగాలు ఉన్నాయన్నారు. ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా పంటకు ఏమైనా నష్టం జరిగితే ఈ క్రాప్ నమోదు వలన తిరిగి వారు నష్టపరిహారం పొందే అవకాశం ఉందన్నారు. తహసీల్దార్ నిర్మలానందబాబా, మండల సర్వేయర్ రమేష్ గౌడ్, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, గ్రామ వ్యవసాయ సహాయకులు చైతన్య, మెహర్నిసా ఉన్నారు.

## మహీధర్‌రెడ్డితో ఆదాల భేటీ



**కందుకూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త** కందుకూరు మాజీ ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డిని బుధవారం మాచవరంలోని ఆయన నివాసంలో నెల్లూరు పార్లమెంటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి మధ్యాహ్నం భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిస్థితులు, పలు అంశాలపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. కొంత కాలంగా వైసీపీకి దూరం పాటిస్తున్న మహీధర్‌రెడ్డితో ఆదాల ప్రభాకర్‌రెడ్డి సమావేశం కావడం ఆసక్తికరంగా మారింది. నెల్లూరు విజయ డైయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఇంకా పలువురు నేతలు ఆదాల ప్రభాకర్‌రెడ్డి వెంట ఉన్నారు.

## అసమర్ధతతోనే కార్పొరేటర్లు పార్టీ మారారు
## నాయకులతో విసిగిపోయాం



**నెల్లూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త-వైద్యం** వైసీపీలో ఉన్న మాజీ మంత్రి అయిన కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఇలాంటి వాళ్ల వల్ల విసిగిపోయి కార్పొరేటర్లు పార్టీ మారారని డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ధ్వజమెత్తారు. గురువారం ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో ఉన్న రూప్ కుమార్ తన కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం జరిగినటువంటి నెల్లూరు జిల్లాలో నెల్లూరు కార్పొరేషన్లో డిప్యూటీ మేయర్ ఎన్నిక, కోవూరు నియోజకవర్గం బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ రెండు వైస్ చైర్ పర్సన్‌ల ఎన్నికకు సంబంధించి మాజీ మంత్రివర్యులు జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కోవూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నెల్లూరు నగర నియోజకవర్గం ఇన్‌ఛార్జీ పర్వతనేని చంద్రశేఖర్‌రెడ్డి, ఇతర కొంత మంది చోట నాయకులు అనేక మంది అనేక రకాలుగా మాట్లాడుకోవడం జరిగిందన్నారు. మేమందరం ఎవరైతే తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇచ్చి తెలుగుదేశం పార్టీలో ఉండి డిప్యూటీ మేయర్‌గా నెల్లూరు నగర కార్పొరేషన్ నుంచి సోదరి తహసీన్‌ని గాని బుచ్చిరెడ్డిపాలెంలో ఇద్దరు మున్సిపల్ చైర్ పర్సన్‌లను మేము ఎన్నుకున్నామన్నారు. ప్రజలు మమ్మల్ని ఓట్లేసి గెలిపించిందానికి వారి ప్రాంతాల్లో అభివృద్ధి చేయాలా అభివృద్ధి చేయాలంటే అధికార పార్టీ సహాయ సహకారాలు ఉండాలన్నారు. కొంత మంది కార్పొరేటర్లు కౌన్సిలర్లు ఎన్నికలకు ముందే ఈ పార్టీతో విసిగెత్తిపోయి మాలాంటోళ్ళం కొంత మంది ఎన్నికలకు ముందే తెలుగుదేశం పార్టీలో చేరమన్నారు. మీకు కార్పొరేటర్లను, కౌన్సిలర్లను కాపాడుకోలేక మీ నాయకత్వ లోపంతో ఎదుటి వారి మీద అబాండాలు వేయడం సరికాదన్నారు. అదే విధంగా అనేక రకాలుగా ఆరోపణలు చేయడం సరికాదన్నారు. రెండు రోజుల క్రితం జరిగినటువంటి నెల్లూరు జిల్లాలో నెల్లూరు కార్పొరేషన్లో డిప్యూటీ మేయర్ ఎన్నిక, కోవూరు నియోజకవర్గం బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ రెండు వైస్ చైర్‌పర్సన్ల ఎన్నికకు సంబంధించి మాజీ మంత్రివర్యులు జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కోవూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, వైసీపీ నెల్లూరు నగర నియోజకవర్గం ఇన్‌ఛార్జీ పర్వతనేని చంద్రశేఖర్‌రెడ్డి, ఇతర కొంత మంది చోట నాయకులు అనేక మంది అనేక రకాలుగా మాట్లాడుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వాళ్ళందరికి వారితో పాటు జిల్లా ప్రజానీకానికి అందరికి కొన్ని విషయాలు తెలియపరచుకుంటున్నానన్నారు. మేమందరం ఎవరైతే తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇచ్చి తెలుగుదేశం పార్టీలో ఉండి డిప్యూటీ మేయర్‌గా నెల్లూరు నగర కార్పొరేషన్ నుంచి సోదరి తహసీన్‌ని గాని బుచ్చిరెడ్డిపాలెంలో ఇద్దరు మున్సిపల్ చైర్‌పర్సన్‌లను మేము ఎన్నుకున్నామన్నారు. రకాలుగా ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గోవర్ధన్‌రెడ్డి నెల్లూరులో గాని బుచ్చిరెడ్డిపాలెంలో గాని మాటకు ముందు రాజ్యాంగం పదవ షెడ్యూల్ కేరళ హైకోర్టు ఒక కాగితపు ముక్క తీసుకుని అబద్దపు మాటలు పలకడం సరికాదన్నారు. గోవర్ధర్‌రెడ్డి నైనేతే ఎన్నికలకు ముందు గతంలో డిప్యూటీ మేయర్‌గా ఉన్న మా స్థాయితో పోలీస్తే మీ పక్కన కూర్చున్నటువంటి కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి 2009లో తెలుగుదేశం పార్టీ తరుపున శాసనసభ్యుడిగా ఎన్నికై రెండు నెలలు అధికారం లేకుండా ఉండటం ఆగలేక ఆనాటి కాంగ్రెస్ పార్టీతో జత కలిసిన ప్రసన్న కుమార్‌రెడ్డిని పక్కన కూర్చోబెట్టుకొని మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. నీకు మాట్లాడే అర్హత కూడాలేదన్నారు. మమ్మల్ని ప్రశ్నించే అర్హత కూడా నీకు లేదన్నారు. మాటకు ముందు మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ గురించి అలాగే రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి గురించి , కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గురించి పరోక్షంగా మాట్లాడుతున్నావే నీకు కనీసం ఆ అర్హత ఉందా అని అన్నారు. మేమందరం టీడీపీలో చేరాం గర్వంగా ఉందన్నారు. మా ప్రాంతాల అభివృద్ధి కోసం మంత్రి నారాయణ మా నెల్లూరుకు చెందిన వారు అలాగే మా ప్రాంతాల్లో అభివృద్ధి జరగాలన్నా ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీలో చేరామన్నారు. ఎన్నికల తర్వాత వీధుల్లో ఒక లైట్ వేయాలన్న రోడ్లు వేయాలన్న, డ్రైన్స్ శుద్ధి చేయాలన్న అధికార పార్టీ మద్దతు కావాలన్నారు. ఆరు నెలల ముందు ప్రజలు ఎవరిని చీదరించుకున్నారరో ఒక సారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు. 73 వేల ఓట్ల మెజార్టీతో నెల్లూరు నగరం ప్రజలు నారాయణని, అలాగే 34 వేల ఓట్ల మెజార్టీతో రూరల్ ప్రజలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని గెలిపించారు. అలాగే 54 వేల ఓట్ల మెజార్టీతో కోవూరు నియోజకవర్గం ఎమ్మెల్యే వేమిరెడ్డిన ప్రశాంతిరెడ్డిని గెలిపించడం ఇలా చూసుకుంటే ఇదంతా ఒక చరిత్ర అని అన్నారు. ఇది నేను చెప్పేది కాదు చరిత్ర చెబుతుందన్నారు. నగర డిప్యూటీ మేయర్ ఎస్ఆర్ తహసీన్ ఇంతియాజ్, సీనియర్ నాయకులు దార్ల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు షేక్ ఆస్మా, మైనుద్దీన్, దేవరకొండ సుజాత అశోక్, గోగుల నాగరాజు, నాయకులు నిశ్చల్ కుమార్‌రెడ్డి, అల్లంపాటి జనార్ధన్‌రెడ్డి, ఊటుకూరు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త** : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి బుధవారం సాయంత్రానికి 1317 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 65.936 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి 650, పెన్నా డెల్టాకు 2750, కండలేరు వరద కాలువకు200 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 98.913మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# సమస్యలు తీరవు.. తీరు మారదు



- కనికరం లేని సదరం క్యాంపు
- పెద్దాసుపత్రిలో దాతలు ఇచ్చిన వీల్‌చైర్లు దివ్యాంగులకు దొరకవు
- దర్జాగా ఇతర పనులకు వీల్ చైర్లు
- దివ్యాంగులే కొనుగోలు చేసి తెచ్చుకుంటున్న వీల్‌చైర్లు
- లాభం లేని హెల్ప్ డెస్క్
- కష్టాలు పడుతున్న 32వేల మందికి పైగా దివ్యాంగులు





**నెల్లూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త-వైద్యం** ఈ ఫొటోను చూడండి..వీల్ చైర్లో కదల్లేని స్థితిలో అఖిల్ అనే దివ్యాంగడున్నాడు. అతను నెల్లూరు ఉమ్మారెడ్డి గుంటకు చెందిన వ్యక్తి. తండ్రి పేరు బొమ్మన హజరత్తయ్య బేల్దారి పనులతో జీవనం సాగిస్తున్నాడు. దివ్యాంగుల సర్టిఫికేట్ల రీ వెర్ఫికేషన్‌ని బుధవారం బిడ్డ అబిల్ను వీల్‌చైర్లో కూర్చోనిబెట్టి నెట్టుకుంటూ పెద్దాసుపత్రికి వచ్చాడు. ఇది పెద్దాసుపత్రి వీల్చైర్ అను కుంటే పొరబడినట్టే.. పెద్దాసుపత్రిలో వీల్ చైర్ అందుబాటులో ఉండటం లేదని తెలుసుకున్న తండ్రి సొంతంగా వీల్ చైర్ కొనుగోలు చేసి అందులో బిడ్డను కూర్చుంబబెట్టి నెట్టుకుంటూ వచ్చాడు. మరో ఫొటోలో కదలలేక వీల్‌చైర్‌లో బిడ్డను చూడండి.. ఇతని పేరు సాయికృష్ణ, రెడ్‌క్రాస్ ద్వారా నడపబుతున్న మానసిక దివ్యాంగుల కేంద్రం విద్యార్ధి. ఈ వీల్‌చైర్ కూడా పెద్దాసుపత్రికి సంబంధించినది కాదు. పెద్దాసుపత్రిలో వీల్‌చైర్ అందుబాటులో ఉండటం లేదని తెలుసుకున్న ఆ బిడ్డ తల్లి సొంతంగా కొనుగోలు చేసి పెద్దాసుపత్రిలోని సదరమ్ క్యాంపుకి తీసుకుని వచ్చారు. రీవెర్ఫికేషన్‌కు రాకపోతే ప్రభుత్వం అందవేస్తున్న సామాజిక పింఛన్ ఆగిపో తుంది. దీంతో వ్యయ ప్రయసాల కోర్చి నడవలేని కదలలేని, మంచంపై ఉన్న దివ్యాంగులందరూ తమ కుటుంబ సభ్యులతో పెద్దాసుపత్రిలో సదరమ్ క్యాంపు రీ వెర్ఫికేషన్‌కు వస్తున్నారు. ఈ నాలుగు రకాల ఫొటోలను పరిశీలించండి. రోగుల కోసం పెద్దాసుపత్రికి దాతలిచ్చిన వీల్‌చైర్‌ను సిబ్బంది వివిద వార్డుల నుంచి నెట్టుకుంటూ వస్తున్నారు. అందులో ఇండెంట్ పుస్తకాలు, రోగుల బెడ్ షీట్లు, మందులకు సంబంధించిన మెటీరియల్ ఉంచి నెట్టుకుంటూ వస్తున్నారు. కదల్లేని నడవలేని రోగుల కోసం ఇచ్చిన వీల్‌చైర్ ఇలా ఇతర పనులకు దర్జాగా వినియోగిస్తున్నారు. పెద్దాసుపత్రిలోని అధికారులు, సిబ్బంది తీరు మారకపోవడంతో దివ్యాంగుల సమస్యలు తీరడం లేదు.

**32,638 మంది దివ్యాంగులకు రీవెర్ఫికేషన్:** ప్రభుత్వం దివ్యాంగులకు అందజేస్తున్న పింఛన్లను కోత పెట్టేందుకు పూనుకుని జిల్లాలోని 32,638 మంది దివ్యాంగ పింఛన్లదారులను రీవెర్ఫికేషన్ సెంటర్లకు వచ్చేలా చేస్తోంది. ఈనెల 3న ప్రారంభమైన ఈ పక్రియ జూన్ వరకు కొనసాగుతుంది. జిల్లాలో 7 ఆసుపత్రిలలో రీవెర్ఫికేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. అందులో నగరంలోని ప్రభుత్వ పెద్దాసుపత్రిలో నాలుగు దివ్యాంగుల కేంద్రాలను ఏర్పాటు చేసింది. కొన్ని రకాల జబ్బులకు సంబంధించి ఇతర సెంటర్లలో డాక్టర్లుపరీక్షలుచేస్తారు.అయితే మానసిక, ఈటున్ది, నేత్రపరీక్షలకు మాత్రం పెద్దాసుపత్రిలోని నవరమ్ సెంటర్‌కు జిల్లాలోని అన్ని ప్రాంతాల దివ్యాంగులు రావాల్సి ఉంది.ఇందువల్ల పెద్దాసు పత్రిలో రోజుకు 300 మందిని పరీక్షించే విధంగా ప్రణాళికను సిద్ధం చేశారు. వీరితో పాటు సహాయకులు కలిసి సుమారు 700 మంది నుండి 800 మంది వరకు వస్తున్నారు.

**తీరుమారదు:** సదరమ్ క్యాంపుకు వచ్చే వారికి కనీస సౌకర్యాలు కల్పించడంలో అదికారుల తీరు మారలేదు. ఫలితంగా దివ్యాంగులకు వీల్ ట్రైర్ దొరకడం లేదు. కొంత మంది సిబ్బంది వీల్ చైర్లను గదులలో ఉంది తాకాలు వేసుకుని అవసరమైనప్పుడు ఇతర పనులకు వినియోగిస్తున్నారు. మంగళవారం ఆరణి కందవ మేస్త్రి పత్రం నిర్వాహకులు 2 వీల్ఛర్లు, 2 ట్రైసైకిళ్లు పెద్దాసుపత్రికి ఇచ్చారు. వీటిని సదరమ్ క్యాంపులో రీవెర్ఫికేషన్ కోసంవచ్చే వారికిఉప యోగిస్తామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిద్దానాయక్‌మీడియాకితెలిపారు.తెల్లవారింది. బుధవారం అవి ఎక్కడున్నాయో కనిపించలేదు.

**కనికరమే లేదా..?** దివ్యాంగులు కదలలేరు. అలాంటి వారి పట్ల ఎ వరైనా కనికరంచూపాలి. అయితే పెద్దాసుపత్రిలో వారి కష్టాలను గాలికొదిలేశారు. సహాయకులతో కలిసి అనేక మంది దివ్యాంగులు, బదిరులు, మానసిక రోగులు సదరమ్ క్యాంపు కోసంవస్తున్నారు.ఇక్కడ వీల్‌చైరు, స్ట్రెచర్లు ఉంటా యనుకుని వస్తే గంటల తరబడి వెతికినా దొరకడం లేదు. అక్కడక్కడ కొంత మందికి మాత్రమే దయదలిచిన సిబ్బంది వీల్‌చైరును ఏర్పాటుచేస్తు న్నారు. మిగతా వారిబాధలు వర్ణణాతీతం.

**ప్రయోజనం లేని హెల్ప్ డెస్క్:** రోగుల సహాయార్ధం పెద్దాసుపత్రిలో సదరమ్ క్యాంపు వద్ద హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశారు. వీరు దివ్యాంగులకు సాయపడాలి. వీల్‌చైరు, డ్రైవర్లు ఏర్పాటు చేయించాలి. తగిన సలహాలు ఇవ్వాలి, ఇక్కడ అలాంటిదేమి లేదు. వీరి కళ్లముందే దివ్యాంగులు నడవలేక నానాయ అగచాట్లు పడుతున్నా పట్టించుకోవడం లేదు. ఆహారం, తాగునీరు కూడా కొంత మందికి అందితే మరికొందరికి అందడం లేదు. ఇకనైనా పరిస్థితిని చక్కదిద్దాలని రోగులు, దివ్యాంగులు, వారి సహాయకులు కోరుతున్నారు.



**ఇబ్బందులు చక్కదిద్దుతున్నాం: డాక్టర్ సిద్దానాయక్, సూపరింటెండెంట్, పెద్దాసుపత్రి**

తొలి రోజు మాత్రమే రోగులకు కొంత ఇబ్బంది కలిగింది. రెండో రోజుకల్లా పరిస్థితులు చక్కదిద్దాం. వీల్‌చైర్లు అందుబాటులో ఉంచాం. రోగులు, దివ్యాంగుల కోసం వినియోగించే వీల్‌చైరును ఇతర పనులకు ఉపయోగించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటాను. హెల్ప్‌డెస్క్‌ను మరింత పటిష్ఠ పరుస్తాం. రోగుల ఇబ్బందులు తొలగిస్తాం.

# కూటమి ప్రభుత్వంలో ప్రజారోగ్యానికి అగ్రస్థానం

### నూతన భవనానికి రూ. 5 కోట్లతో ప్రతిపాదనలు



**కోవూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : కూటమి** ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన తర్వాత ప్రజలకు సంబంధించిన వైద్య ఆరోగ్యంపై పెద్ద పీట వేసిందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ హోదాలో బుధవారం ఆమె ఆస్పత్రిలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సామాజిక ఆరోగ్య కేంద్రం నూతన భవనానికి రూ.ప 5 కోట్లతో ప్రతిపాదనలు పంపడం జరిగిందని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందన్నారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి పెద్ద పీట వేస్తూ బడ్జెట్లో 18,421 కోట్లు కేటాయించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి వైద్య చేయించుకోలేని పేదల పట్ల మానవతా దృక్పదంతో వ్యవహరించి వారికి మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా వైద్యులకు సూచించారు. ముఖ్యంగా అంగవైకల్యం వారికి ఇచ్చే దివ్యాంగ సర్టిఫికెట్ల విషయంలో జాప్యం చేయవద్దన్నారు. ముఖ్యంగా ఈ ఆస్పత్రి రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి పథంలో పయనింపజేసేలా తమవంతుగా చర్యలు తీసుకుంటామన్నారు.

**వీపీఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో :** కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి వీపీఆర్ ఫౌండేషన్‌కు మార్చురీకి ఫ్రీజర్‌ను వితరణగా అందజేస్తామన్నారు. అదేవిధంగా ఆస్పత్రికి వచ్చే రోగులకు, ఆరోగ్య సిబ్బందికి మంచినీటి సమస్యగా ఉందని తెలియడంతో వాటర్ ప్లాంట్ కూడా ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అదే విధంగా సెలవులో ఉన్న గైనకాలజిస్ట్ స్థానంలో కొత్త వారిని నియమించాలని ఉన్నతాధికారులు తెలిపారు. ప్రతి నెల ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమస్యలు తెలియజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంటాచలపతి గౌడ్, అభివృద్ధి కమిటీ సభ్యులు మల్లికార్జున్‌రెడ్డి, ప్రసన్న, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజ గోపాల్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, కాటంరెడ్డి కృష్ణారెడ్డి, కోవూరు నీటి సంఘం అధ్యక్షులు అత్తిపల్లి శివారెడ్డి, ఎంపీపీ పార్వతి, తదితరులు ఉన్నారు.



# మాజీ ఏఎంసి ఛైర్మన్ “మన్నెమాల”ను సస్పెండ్ చేయాలి

### వైసిపి నియోజకవర్గ నేతల డిమాండ్

**కావలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** వైసిపి మాజీ ఏఎంసి ఛైర్మన్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నెమాల సుకుమార్‌రెడ్డిని సస్పెండ్ చేయాలని కావలి నియోజకవర్గ వైసిపినేతలు డిమాండ్ చేశారు. బుధవారం వైసిపి జిల్లా అద్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డిని నెల్లూరులో కలిసి కావలి వైసిపినేతలు సస్పెండ్ చేయాలంటూ వినతిప్రతాన్ని అందచేశారు. కావలిలో వైసిపినేత సుకుమార్‌రెడ్డి తీరు బాగలేదని, అతనిని పార్టీనుండి సస్పెండ్ చేయాలని వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి తెలపాలని కోరారు. కావలిలో అక్రమలేఅవుట్లరూపంలో అక్రమంగా సంపాదించుకుని ఈ రోజు వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిపై నిందలు మోపడం నచ్చలేదంటూ ఆరోపించారు. టిడిపి నాయకులతో కుమ్మక్కై తన అక్రమలేఅవుట్లు కాపాడుకోవడానికి మా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిపై ఆరోపణలు చేస్తున్నాడన్నారు. అంతేకాకుండా కావలి నియోజకవర్గంలో వైసిపి నాయకులమధ్య చిచ్చురేపుతున్నాడని ఫిర్యాదుచేశారు. ఇవన్నీ పార్టీకి తీవ్రనష్టం కలుగుతాయని, తక్షణమే సుకుమార్‌రెడ్డిని పార్టీనుండి సస్పెండ్ చేయాలని మాజీ మంత్రి వైసిపి జిల్లా అద్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డిని డిమాండ్ చేశారు. వైసిపి కావలి పట్టణ అద్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి నాయకత్వంలో కాకాణిని కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో కావలి ఏఎంసి మాజీ ఛైర్మన్ సన్నిబోయిన ప్రసాద్‌యాదవ్, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు కనమర్లపూడి వెంకటనారాయణ, గంధం ప్రసన్నాంజనేయులు, దామిశెట్టి సుధీర్‌నాయుడు, నెల్లూరు వెంకటేశ్వర్‌రెడ్డి, గుడ్లూరు మాల్యాద్రి, చెన్ను ప్రసాదరెడ్డి, అల్లూరుకు చెందిన నీలంసాయి, బీద రమేష్, బోగోలు మండల వైసిపి అద్యక్షులు వీర రఘుయాదవ్, దగదర్తి మండల అద్యక్షుడు మహేష్‌నాయుడు, తదితర ముఖ్యనేతలు పాల్గొని మన్నెమాలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని వైసిపి పార్టీలో మళ్లీ సంచలనం సృష్టించినట్లయింది. గతంలో ఒకసారి ఆయనను మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి పార్టీనుండి సస్పెండ్ చేయించారు. మళ్లీ ఆయనను పార్టీలోకి తీసుకోవడం జరిగింది. తిరిగి రెండవ సారి ఆయనను మళ్లీ పార్టీనుంచి సస్పెండ్ చేయాలని వైసిపినేతలు డిమాండ్ చేయడం చర్చనీయాంశమైంది. ఇటీవల కావలి “కలయిక” కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన రియల్టర్ల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిపై విమర్శనాస్త్రాలు సంధించడం తెలిసిందే. దీంతో ఉగ్రులైన వైసిపినేతలు మళ్లీ మరోసారి మన్నెమాలను సస్పెండ్ చేయాలంటూ జిల్లా అద్యక్షుడు కాకాణిని డిమాండ్ చేశారు.



## ప్రసన్ననుగురించి మాట్లాడుకోవడం వేస్ట్

**కోవూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** కేవలం ఆరిపోతున్న తమ ఉనికిని కాపాడుకునేందుకే మాజీ ఎమ్మెల్యే ప్రసన్న ప్రెస్‌మీట్‌లు పెట్టి మీడియా ముందు కపట నాటకాలు ఆడుతున్నాడని, ఆయనకు తెలిసిందల్లా దోచుకోవడం దాచుకోవడమే అని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కోవూరులో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమం సందర్భంగా మీడియా మిత్రులు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా ఆమె మాట్లాడుతూ సొంత పార్టీలోని నాయకులను అదుపులో పెట్టుకోవడం చేతకాక మాపై నిరాధార ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రసన్న ప్రవర్తిస్తున్న తీరు ఆయన అసమర్థతకు అద్దం పడుతుందన్నారు. మాజీ మంత్రిని అని ఘనంగా చెప్పుకునే ఆ మాజీ ఎమ్మెల్యే ఎవరి ప్రభుత్వంలో మంత్రి అయ్యారో ఒక సారి గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. రాజకీయ భిక్ష పెట్టిన తెలుగుదేశం పార్టీకే వెన్నుపోటు పొడిచిన ప్రసన్నకుమార్‌రెడ్డి తెలుగుదేశం పార్టీని , మమ్మల్ని విమర్శించే స్థాయి లేదన్నారు. కేవలం పనీ పాట లేక ఈ మాజీలు కేవలం పబ్లిసిటీ కోసమే ప్రెస్‌మీట్లు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి అని చెప్పుకునే ప్రసన్న వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారా.. లేక టీడీపీ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారా చెప్పాలని ప్రశ్నించారు. కేవలం తమ సొంత స్వలాభం కోసం తప్ప సామాన్యుల కోసం పనిచేసిన చరిత్ర ఈ మాజీల మాటలకు లేదన్నారు. ఇటువంటి వారు పెట్టే ప్రెస్ మీట్లు అర్ధరహితమని ఈ సందర్భంగా ఆమె ఘాటుగా విమర్శించారు. ఇప్పటికే ఈ మాజీలకు ప్రజలు బుద్ధి చెప్పారని, మరలా బుద్ది చెప్పే రోజు దగ్గరలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, టీడీపీ సీనియర్ నాయకులు జెట్టి మదన్‌రెడ్డి, అత్తిపల్లి శివారెడ్డి, సర్పంచ్ విజయ, నేతలు పెంచలయ్య, బాలరవి, అశోక్‌రెడ్డి , జహంగీర్, జమీర్, రధాకృష్ణ, శ్రీనివాసులునాయుడు, చిన్నయ్య, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు, జనసేన నాయకులు మున్వర్ బాషా, అల్తాఫ్, తదితరులు ఉన్నారు.



## గుండెకు భరోసా టెనెక్టిప్లెస్ ఇంజక్షన్ ఉచితం



**కావలి, ఫిబ్రవరి05 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఉచితంగా వైద్యం అందించేందుకు ప్రణాళికలు అమలు చేస్తుందని కావలి ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ పి.పద్మావతి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడారు. గుండెపోటు వచ్చినవారికి మొదటి గంటలోనే గుండెకు భరోసాగా ఉచితంగా 45వేల రూపాయలు విలువచేసే టెనెక్టిప్లెస్ ఇంజక్షన్ను అందించి ప్రాణాలు కాపాడుకునేలా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఏర్పాటుచేశారన్నారు. కావలి ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ఈ ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్పొరేట్ వైద్యశాలకు ధీటుగా కూటమి ప్రభుత్వం అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖరీదైన అత్యవసర మందులు అందుబాటులోకి తీసుకురావడం ఎంతైనా హర్షనీయమన్నారు. గుండెపోటు వచ్చినవారి ప్రాణాలను కాపాడుకునేందుకు కావలి ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ఈ ఇంజక్షన్ అందుబాటులో ఉందని ఆమె తెలిపారు. కావలి పట్టణం పరిసరప్రాంతాల ప్రజలకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.-గుండెపోటు లక్షణాలు...ఛాతీనొప్పి, ఎడమ భుజంలాగడం, ఆకస్మిక ఆయాసం, గుండెదడ, స్పృహకోల్పోవడంలాంటి లక్షణాలు ఉంటే గుండెపోటు ఉన్నట్లు గుర్తించాలన్నారు. ఈ లక్షణాలు ఉన్న మొదటి గంటలోనే 108కు ఫోన్చేస్తే వెంటనే దగ్గరలో ఉన్న సామాజిక ఆరోగ్యకేంద్రంకాని, ఏరియా ఆసుపత్రి లేదా జిల్లా ఆసుపత్రికి తీసుకువెళతారన్నారు. ప్రాథమిక పరీక్షలు నిర్వహించి మొదటి గంటలోనే 45వేల రూపాయల విలువైన టెనెక్టిప్లెస్ ఇంజక్షన్ను ఉచితంగా అందించి ప్రాణాలు కాపాడతారన్నారు. అన్ని సర్వజన ఆసుపత్రుల్లో, ఎన్టిఆర్ వైద్యసేవతో గుర్తింపు పొందిన ప్రైవేటు ఆసుపత్రులలో ఆంజియోప్లాస్టి, బైపాస్ సర్జరీ చికిత్సను అందుబాటులో ఉంటాయన్నారు. మొదటి గంట అత్యంత కీలకమన్నారు. వెంటనే ప్రాణాలను కాపాడుకోవాలన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం చొరవ స్ఫూర్తిదాయకం





**కోవూరు,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఇంటర్ కళాశాలల్లో కూడా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టడం శుభపరిణామమని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయప్రతాప్రెడ్డి అన్నారు. కోవూరులోని జేబీఆర్ ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో విద్యార్ధులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఈ భోజన పతకానికి అందిస్తున్న బియ్యం ఆశించిన మేర లేవని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ పథకాన్ని మరింత పటిష్టంగా అమలు చేసేలా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తగు చొరవ తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థుల కోసమే ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఏజెన్సీలు కూడా విద్యార్ధులకు బలవర్ధకమైన ఆహారం అందించేలా చొరవ తీసుకోవాలన్నారు. ఈ పాఠశాలలో విద్యార్ధులకు మెనూలో లేకపోయినా పచ్చడి ఏర్పాటు చేయడం పట్ల ఏజెన్సీని ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలని సూచించారు.

**- పీఎం మాతృవందన యోజన పథకం భేష్**

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో గర్భవతుల కోసం ప్రవేశపెట్టిన పీఎం మాతృవందన యోజన పథకం మంచి పథకం అని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఆస్పత్రిలో బిడ్డ పుట్టిన వెంటనే రూ. 5 వేలు, రెండవ బిడ్డ ఆడపిల్ల అయితే రూ. 6 వేలు సంబంధిత తల్లి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. ఇటువంటి పథకాల వలన మాతృమరణాలు ఘననీయంగా తగ్గుదల పట్టాయన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు కూడా ఈ పథకాలపై గర్భవతులకు, బాలింతలకు అవగాహన కల్పించేలా ఆరోగ్య సిబ్బందికి తగు సూచనలు ఇవ్వాలన్నారు. కేవలం ఆధార్లో పేర్లు పొరపాటు, చిన్న చిన్న సాంకేతిక కారణాల మూలంగా కొంతమందికి ఈ నగదు జమ కావడం వాస్తవేనని, ఇటువంటి వాటి పట్ల వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీహరి, ఏఎస్వో అంకయ్య, సీఎస్డీటీ బాలకోటమమ్మ, రేషన్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## మూడు గంటల పాటు విద్యుత్కు అంతరాయం



**కోవూరు,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** కోవూరులోని 132 కేవీ ఎన్టీఎస్ నందు ఆధునీకరణ పనులు జరుగుతున్న దృష్ట్యా గురువారం మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం జరుగుతుందని ట్రాన్స్కో డీఈ కె. మధుసూదన్రెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ కోవూరు పట్టణం, మండల పరిధిలోని గ్రామాలకు ప్రత్నామ్నాయ ఏర్పాట్ల ద్వారా విద్యుత్ సరఫరా ఇవ్వడం జరుగుతుందన్నారు. వ్యవసాయ వినియోగదారులకు మాత్రం త్రీఫేస్ సరఫరా ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంల వరకు మిగిలిన సరఫరాను సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. వ్యవసాయ వినియోగదారులు త్రీ ఫేస్ సరఫరా సమయాల్లో జరిగిన మార్పును గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలన్నారు.

## అడ్వకేట్ రవీంద్ర తండ్రి నేత్రాలు దానం



**విడవలూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** విడవలూరు గ్రామానికి చెందిన మడపర్తి రామకృష్ణయ్య (97) అనారోగ్యంతో మృతి చెందగా ఆయన నేత్రాలను మన సేవ సంస్థ వ్యవస్థాపకులు దేవళ్ళ శ్రీనివాసులు రెడ్డి సహకారంతో నెల్లూరు మోడల్ హాస్పిటల్కి కుటుంబ సభ్యులు దానం చేశారు. నేత్రాలను ఐ టెక్నీషియన్ వేణు సేకరించారు.

## ఎలుకల నివారణకు రైతులకు అవగాహన ఏడిఏ సుజాత



**విడవలూరు, ఫిబ్రవరి 5, ప్రభాత వార్త:** మండలం అలగానిపాడు, ముదివర్తి గ్రామంలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం కోవూరు ఏడిఏ డి. సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరిలో ఎలుకల నివారణకు రైతులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క రైతు కచ్చితంగా ఈ పంట నమోదు చేసుకోవాలని తద్వారా ధాన్యం కొనుగోలులో కేంద్రాల్లో దాన్యం సేకరణ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య, అన్నా రెడ్డిపాలెం వి ఏ ఏ కామాక్షి, ముదివర్తి ఎంపీఈఓ సాయి లక్ష్మి, రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## క్రీడా ప్రాంగణంకి సమయం కేటాయించాలి

**- జనసేన నాయకులు శ్రీనాథ్**



**విడవలూరు, ఫిబ్రవరి 5, ప్రభాత వార్త:** మండలం వావిళ్ళ గ్రామంలో ఉన్న క్రీడ ప్రాంగణం జిల్లా విద్యాశాఖ కార్యదర్శి సమయం కేటాయించడం ప్రజల్లో అసంతృప్తి ఏర్పడిందని జనసేన మండల అధ్యక్షులు శ్రీనాథ్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యలతో బాధపడుతూ ఆరోగ్య క్షమాల కోసం యోగ వ్యసనాలు చేయాలనుకుంటే జిల్లా విద్యాశాఖ అధికారి సమయం కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం క్రీడాకారులు సంతృప్తికి లోనయ్యారు. ప్రజల్లో బిపి, షుగర్, వివిధ రకాల వ్యాధులు బారినబడి ఆరోగ్యం కాపాడుకోవటం కోసం వ్యసనాలు చేస్తున్నారు. అలాగే ఎంతోమంది యువకులు ఉత్సాహవంతులు క్రీడా ప్రాంగణంలో ఆటలు నేర్చుకోవాలనుకుంటే తక్కువ సమయం కేటాయించడం భావ్యం కాదన్నారు. ఇకనైనా జిల్లా అధికారులు పాఠశాల సమయాన్ని మినహాయించి గ్రామంలో ఉన్న ప్రజలు, యువకుల కోసం ఉదయం, సాయంత్రం సమయాన్ని కేటాయించాలని కోరారు.

## 7 వరకే కార్పోరేషన్ల రుణాలకు ధరఖాస్తులు

**మనుబోలు ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** బిసి కార్పోరేషన్ ద్వారా ఇచ్చే సబ్సిడీ రుణాలుకు ఈ నెల 7 వ తేది గడువు ముగుస్తుందని మనుబోలు ఎంపిడిఒ జలజాక్షి తెలియజేశారు.సబ్సిడీ రుణాలు ధరఖాస్తు చేసుకోదలచిన వారు మీసేవా కేంద్రంలో లేదా స్దానిక సచివాలయంలో ధరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.ఈబిసి,కమ్మ,రెడ్డి, ఆర్యవైశ్య, బ్రాహ్మణ,కాపు,కులాలకు చెందిన వారు ఒబిఎంఎంఎస్ వైబ్ సైట్ ద్వారా ధరఖాస్తు చేసుకోవల్సిందిగా సూచించారు. ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి స్వయం ఉపాధీ రుణాలు స్దాపించుకునేందుకు ప్రభుత్వం బ్యాంకు లింకుతో సబ్సిడీతో కూడిన రుణాలను మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. మనుబోలు మండలానికి మొత్తల 43 యూనిట్లు వచ్చినట్లు ఆమె తెలిపారు. బిసిలకు 30, ఈబిసికి2, కమ్మకు 2, రెడ్డికి 3, ఆర్యవైశ్యులకు 1,బ్రాహ్మణలకు 1, కాపులకు 4 వంతును మంజూరు అయినట్లు తెలిపారు.ధరఖాస్తు చేయదలచిన వారు ఆదార్, కుల ద్రవీకరణపత్రం, ఇన్కం సర్టిఫికేటు, విద్యార్హత వివరాలతో స్దానిక సచివాలయం పరిధిలో మీసేవా కేంద్రంలో స్వయంగా ధరఖాస్తు చేసుకోవచ్చునని ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిఓ సూచించారు.

## విద్యార్థులను అభినందించిన మండల విద్యాశాఖ అధికారిణి



**ఉదయగిరి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని ఉదయగిరి మండల విద్యాశాఖాధికారి-2 తోట శ్రీనివాసులు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెంగళరావు నగర్ మెయిన్, వెంగళరావు నగర్ ఉర్దూ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖాధికారి అన్ని తరగతుల విద్యార్థుల అభ్యసన పఠన సామర్థ్యాలను పరిశీలించారు. ప్రాథమిక పాటశాల వెంగళరావు నగర్ మెయిన్ పాఠశాల నందు విద్యార్థుల సామర్థ్యాలు తరగతి స్థాయి కంటేమిన్నగా ఉన్నవని విద్యార్థులను ప్రధానోపాధ్యాయుని రఫిక్ సుల్తానాని అభినందించారు. తదుపరి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం ను పరిశీలిస్తూ భోజనం ఎలా ఉంది అని విద్యార్థులను అడుగగా చాలా బాగా ఉందని విద్యార్థులు చెప్పడంతో భోజనంను పరిశీలించిన మండల ఎంఈఓ సంతృప్తి చెంది మధ్యాహ్న భోజన కార్యనిర్వాహకులను అభినందించారు.

## మంచానికే పరిమితమైన బాదుల్లాకు అండగా హ్యాపీసేవాసంస్త



**కావలిరూరల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** గత పదినెలలుగా మంచానికే పరిమితమైన ఆటోడ్రైవర్ బాదుల్లా కుటుంబానికి అండగా ఉంటున్న హ్యాపీసేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషాను ఆ సంస్థ గౌరవఅధ్యక్షులు షేక్.ఖాదర్బాష అభినందించడం జరిగింది. కావలి వెంగళరావునగర్కు చెందిన బాదుల్లాకు హ్యాపీసేవాసంస్థ ఆధ్వర్యంలో బుధవారం బియ్యం, నిత్యావసర వస్తువులు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా షేక్.ఖాదర్బాష మాట్లాడారు. బాదుల్లా గత పది నెలలక్రితం హైబి.పికి లోనై కుడికాలు, కుడిచెయ్యి, నోటిమాట పడిపోయి అనేక ఇబ్బందులకు గురై బాధపడుతున్న సమయంలో సయ్యద్ ఘనీబాష నేనున్నానని భరోసా ఇవ్వడమే కాకుండా పదినెలలుగా ఆ కుటుంబానికి మిత్రులు, దాతల సహకారంతో అండగా నిలవడం అభినందనీయమని తెలియచేశారు. సయ్యద్ ఘనీబాష మాట్లాడారు. కావలి పట్టణవాసి అయిన షేక్.నిషాద్ కుమారుడు, షేక్.రాయన్ పుట్టినరోజు సందర్భంగా బాదుల్లా కుటుంబానికి సహాయం అందించడం ఎంతో సంతోషంగా ఉందని తెలియచేశారు. నిషాద్ ఎన్నో సేవాకార్యక్రమాలకు సహాయం అందిస్తున్నారని, కరోనా సమయంలో వారి సహకారం మరువలేనిదన్నారు. బాదుల్లాకు దాతలు ముందుకువచ్చి తమకు తోచిన సహాయం అందచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హ్యాపీ సేవాసంస్థ ఉపాధ్యక్షులు దేవరకొండ విజయ్, సలహాదారులు చేవూరి ప్రభయ్య, రత్నమ్మ చారిటుబల్ట్రస్ట్ అధ్యక్షులు ఎంవియన్ ప్రసాదరావు, షేక్.ఖాసీం, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## డైరీసైన్స్ చదివేవిద్యార్థులు క్షేత్రపరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



**కావలిరూరల్, ఫిబ్రవరి05 ప్రభాతవార్త :**డైరీసైన్స్ చదువుకునే విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా క్షేత్రపరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జవహర్భారతి హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్గా పనిచేసి, రాష్ట్రప్రభుత్వంనుంచి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును స్వీకరించిన డాక్టర్ ఆర్.మల్లికార్జునరెడ్డి తెలియచేశారు. జవహర్భారతి డిగ్రీ కళాశాల డైరీసైన్స్ విభాగంలో బుధవారం జవహర్భారతి కళాశాల స్వయం ఉపాధికోర్సుల సంచాలకులు డాక్టర్ ఆర్.మాల్యాద్రి అధ్యక్షతన జాతీయరంగంలో పాడిపరిశ్రమ, ఒక పరిశీలన అనే అంశంపై డాక్టర్ ఆర్.మల్లికార్జునరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. పాడిపరిశ్రమ జాతీయస్థాయిలో ఎన్నో కొత్తపద్ధతులు, టెక్నిక్ల ద్వారా దినదినాభివృద్ధి చెందుతుందని తెలియచేశారు. క్షీరవిప్లవం ద్వారా ఎంతో ఉత్పత్తి సాధించారని తెలియచేశారు. విద్యార్థులను విజ్ఞానయాత్రలకు డైరీఫామ్లకు, పాలశీతలీకరణ కేంద్రాలకు తీసుకువెళ్లి అక్కడ జరిగే ప్రాసెస్ను ప్రత్యక్షంగా చూపించి విజ్ఞానాన్ని పెంపొందించాలని తెలియచేశారు. విశిష్ట అతిధిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడారు. నిత్యజీవితంలో ప్రతి ఒక్కరికి అవసరమైన పాల ఉత్పత్తులకు సంబంధించి ప్రతి ఒక్క విద్యార్థి కనీస అవగాహన కలిగిఉండాలని తెలియచేశారు. డాక్టర్ ఆర్.మాల్యాద్రి మాట్లాడారు. జవహర్భారతి కళాశాల పేదవిద్యార్థులు చదువుకోవడానికి, రాణించడానికి ఎన్నోవసతులు, వనరులు ఉన్న ఒక దేవాలయంలాంటిదని తెలియచేశారు. ఇక్కడ చదువుకున్న ఎంతోమంది జాతీయస్థాయిలో పేరప్రఖ్యాతులు సంపాదించుకున్నారని తెలియచేశారు. అనంతరం డాక్టర్ ఆర్.మల్లికార్జునరెడ్డిని దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరీసైన్స్ హెడ్ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ జి.రమణారెడ్డి, అధ్యాపకులు జి.అమరావతి, ఎ.దుశ్యాంక, సిహెచ్.ప్రత్యూష, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి కల్పనే లక్ష్యంగా టైటస్ నిర్మల్ కుమార్



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** వారంటే సమాజంలో ఓ చులకన భావం కన్న వారికే చిదరిపులతో సమాజానికి దూరంగా బిక్షాటన చేసుకుంటూ జీవనం సాగించే ట్రాంజెండర్స్ బతుకుల్లో బాగు చేసేందుకు వారు సమాజంలో గౌరవంగా బతికేందుకు వారికి స్వయం ఉపాధి అందించేందుకు డాక్టర్ స్టేటస్ నిర్మల్ కుమార్ సరికొత్త ఆలోచనతో ట్రాంజెండర్స్ సమాజంలో మంచి పేరు వచ్చేలా కృషి చేస్తున్నారు. నెల్లూరు రూరల్ లోని ఆబైడింగ్ హోప్ ట్రస్ట్ మరియు పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బుధవారం ట్రాంజెండర్స్ కు స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నిర్మల్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో వివక్షకు గురవుతున్న ట్రాన్జెండర్స్కి సమాజంలో గౌరవం పెంచేందుకే స్వయం ఉపాధి కల్పించామని చెప్పారు. స్త్రీ పురుషులు ఎలానో వారు కూడా సమాజంలో ఉన్నత స్థాయిలో జీవించాలన్నదే మా సంస్థ లక్ష్యం అని ఆయన చెప్పారు. స్వయం ఉపాధి కల్పనతో వారికి సమాజంలో గౌరవంతో పాటు ఆర్థికంగా ఎదుగుతారని తెలిపారు. నిరుద్యోగ నిర్మూలనకు కుటుంబంలో ప్రతి ఒక్కరు స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు. నిరుద్యోగులకు స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జాషువా, డాక్టర్ విజయ, జయప్రకాష్, దిలీప్ కుమార్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ రికార్డులను తనిఖీ



**కొడవలూరు (విడవలూరు), ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** మండలం నార్త్ రాజుపాలెం గ్రామ సచివాలయంను జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి మోహన్ రావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ పరంగా అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఇండస్ట్రీస్ సర్వే సిటిజన్ మిస్సింగ్ సర్వే అక్షరాస్యత సర్వేల గురించి సచివాలయం సిబ్బందని అడిగి తెలుసుకున్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు వినియోగం బోర్వెల్స్ మరమ్మత్తులు సంబంధించి,కార్యాలయం రికార్డులను పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో వెంట ఎంపీడీవో వెంకట సుబ్బారావు, ఏవో రాంప్రసాద్, ఈవో పీఆర్డి సాయి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి విజయ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంయుక్త సేవాసంస్థకు మూడు కుట్టుమిషన్లు అందచేసిన దాతలు





**కావలిరూరల్, ఫిబ్రవరి05 ప్రభాతవార్త :** సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన ప్రారంభం కానున్న ఉచిత కుట్టుశిక్షణ తరగతులకు బుధవారం కావలి వెంగళరావునగర్ నివాసులు బివి రత్నమ్మ చారిటబుల్ట్రస్ట్ ఛైర్మన్, విశ్రాంత అధ్యాపకులు ఎంవియన్ ప్రసాదరావు రెండు కుట్టుమిషన్లను, ఇందిరానగర్వాసులు వడ్డి వెంకటేష్వారి సతీమణి వడ్డి సంతోషమ్మ జ్ఞాపకార్ధం ఒక కుట్టుమిషన్ అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర మాట్లాడారు. త్వరలో ప్రారంభం కానున్న ఉచిత కుట్టు శిక్షణ తరగతులకు కుట్టుమిషన్ల అవసరమై ఉందని తెలియచేసిన వెంటనే స్పందించి సంస్థకు మూడు కుట్టుమిషన్లు అందచేసిన దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేశారు. గతంలో సంయుక్త సేవాసంస్థద్వారా ఐదు బ్యాచ్లకు ఉచిత కుట్టుశిక్షణ నేర్పడం జరిగిందని తెలియచేశారు. అదే విధంగా మగ్గం, బ్యూటీపార్లర్, కంప్యూటర్ శిక్షణ కూడా దాతల సహకారంతో ఉచితంగా నేర్పడం జరిగిందని తెలియచేశారు. ఈ సంవత్సరం పేద మహిళాసాధికారతకోసం మరోసారి మా సంయుక్త సేవాసంస్థ ద్వారా సంయుక్త సేవాసంస్థ సభ్యుల సహకారంతో ఉచిత కుట్టుశిక్షణాతరగతులు ప్రారంభిస్తున్నామని తెలియచేశారు. సంస్థద్వారా చేస్తున్న ప్రతి కార్యక్రమానికి అండగా నిలుస్తున్న తమయొక్క సంస్థ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## సర్వేపల్లి సమగ్ర అభివృద్ధే నా లక్ష్యం

- ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాం
- సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**ముత్తుకూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** సర్వేపల్లి సమగ్ర అభివృద్ధే నా లక్ష్యమని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పశువైద్యశాలతో పాటు సిమెంట్ రోడ్లను మండలంలోని వల్లూరులో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గిరిజన కుటుంబానికి ఫిబ్రవరి నెలాఖరు లోపు ఆధార్ కార్డులు ఇప్పించే బాధ్యతను సచివాలయ ఉద్యోగులకు అప్పగించామన్నారు. తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటి నుంచి అండగా నిలుస్తున్న వల్లూరు పంచాయతీ ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. వల్లూరు పంచాయతీ ప్రజలు ఎదుర్కొంటున్న అని సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ప్రజలకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తాను. ఫిబ్రవరి నెలాఖరు లోపు గిరిజనులందరికీ ఆధార్ కార్డులు ఇప్పించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తున్నామన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించే బాధ్యతను సచివాలయ ఉద్యోగులతో పాటు అధికారులకు అప్పగించామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మండలాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాలకు వేలాదిగా అర్జీలు వస్తున్నాయని, ప్రతి సమస్యను నిర్ణీత సమయం లోపు పరిష్కరించేందుకు అధికారులతో సమీక్షలు నిర్వహించి సూచనలిస్తున్నామన్నారు. కలెక్టర్ కూడా పర్యవేక్షిస్తున్నారు. నారా లోకేష్ బాబు దావోస్ వెళ్లినా, ఢిల్లీ వెళ్లినా రాష్ట్రానికి పెట్టుబడులు తేవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రానికి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. నదుల అనుసంధానంతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో సాగు, తాగునీటి సమస్య లేకుండా చేసే ప్రయత్నంలో ఉన్నారు. కృష్ణపట్నంలోని 2600 ఎకరాల రిలయన్స్ భూముల్లోనూ సోలార్ సంబంధిత మూడు పరిశ్రమల ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. మూడు, నాలుగు నెలల్లో పరిశ్రమలు ప్రారంభించకపోతే అప్పట్లో భూములను త్యాగం చేసిన రైతులు తిరిగి వాటిలోకి ప్రవేశించే పరిస్థితి వస్తుందని అనిల్ అంబానీ ప్రతినిధులకు సూచించారు. త్వరలో వరికోతలు ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో 300 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు జిల్లా అధికారులు ఇప్పటికే చర్యలు చేపట్టారు. ధాన్యంలో వీలైనంత వరకు తేమ లేకుండా ఆరబెట్టి కనీస మద్దతు ధర పొందాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 3పొగాకు బ్యారెన్లు దగ్ధం: బారీగా ఆస్తి నష్టం





**కలిగిరి, పిబ్రవరి 5, ప్రభాతవార్త;** కలిగిరి మండలం క్రిష్ణారెడ్డిపాళెంలో మూడు పొగాకుబ్యారెన్లు అగ్ని ప్రమాదంలో కాలిపోగా బాదితులకు సుమారు రు. 20 లక్షలవరకునష్టంవాటెల్లినట్లు బాదితులు తెలిపారు. బాదితులు తెలిపిన వివరాల ప్రకారంక్రిష్ణారెడ్డిపాళెంకు చెందిన పల్లపోలు కాంతమ్మ,చాగంటి ధనమ్మ, దండా శాంతమ్మలకు చెందిన పొగాకు బ్యారన్లుమూడు ఒకదా నికొకటి ఆనుకొని ఉన్నాయి.ఈ మూడు బ్యారన్ల నిండా పొగాకు కాల్పు జరుగుతుంది. కాల్పు చివర దశలో ఉన్న సమయంలో మంగళవారం అర్ధ రాత్రి సుమారు 2గంటల సమయంలో కాలే బ్యారన్నుండి పొగాకు కర్ర పొగ గొట్టంపై పడడంతో మంటలు అంటు కున్నాయన్నారు. దానితో ఒకదాని తరువాత ఒకటిగా మూడుబ్యారన్లకు మంటలు అంటుకొని బ్యారన్లు పూర్తిగా కాలిపోయాయన్నారు. విషయంతెలిసిన వెంటనే వింజమూరు ఫైర్ష్టేషన్కి సమాచారం ఇవ్వగా పైరు సిబ్బందివచ్చి మంటలను ఆర్పివేయడం జరిగిందన్నారు.నోటిదగ్గరకు వచ్చిన పంట కళ్లముందే కాలిపోవడంతో ఏమిచేయలేని పరిస్తితిలో ఉన్నామన్నారు.మూడు బ్యారన్లమీద సుమారు రు.20లక్షలవరకు నష్టంవాటెల్లిందని ప్రభుత్వమే తమను సత్వరం ఆదుకోవాలన్నారు.బ్యారన్లుసైతం కాలిపోవడంతో ఉన్న పొగాకుకాల్పు కూడా కష్టతరమౌతుందని బాదితులు వాపోయారు.

## శాంతినికేతన్ విద్యార్థులకు అభినందనల వెల్లువ



**అనంతసాగరం,ఫిబ్రవరి5,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అనంతసాగరంలోని శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులను కరస్పాండెంట్ గోలిప్రభాకర్, డైరెక్టర్ పాపిశెట్టి నర్సింహులు , ప్రధానోపాధ్యాయురాలు భువనేశ్వరిలు అభినందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాస్థాయి మనోహర్రెడ్డి మెమోరియల్ టాలెంట్ టెస్ట్లో మొదటి బహుమతి బత్రెడ్డి లహరి, మూడవ బహుమతి చల్లా అనన్య, కాకూరు వర్షిణిలు ఉత్తమ ప్రతిభ కనపరచి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్రెడ్డి , అపస్మా రాష్ట్ర అధ్యక్షులు తులసి విష్ణుప్రసాద్, రాష్ట్ర సీనియర్ వైస్ప్రెసిడెంట్ నేతాజీ సుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఎన్.శ్రీధర్ల చేతుల మీదుగా బహుమతులను అందుకున్నారన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## సుబ్బరాయుడుకి నివాళులర్పిస్తున్న మహీదర్‌రెడ్డి



కందుకూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : మండల కేంద్రమైన లింగసముద్రం గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు కిలారి సుబ్బరాయుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం జరిగిన దశదిన కర్మకి కందుకూరు మాజీ ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి హాజరై సుబ్బరాయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుబ్బరాయుడు కుమారులు మాధవ, మల్లిఖార్జునలతో మాట్లాడి సానుభూతి తెలిపారు. అదే విధంగా మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కృష్ణయ్య, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ షఫీ, యర్రారెడ్డిపాలెం గ్రామ సర్పంచ్ డబ్బుగొట్టు మల్లిఖార్జున, వైసీపీ మాజీ మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ వరికూటి కృష్ణారెడ్డి, లింగసముద్రం మాజీ సర్పంచ్ మాచేపల్లి మాల్యాద్రి, సుబ్బరాయుడుకి నివాళులర్పించారు.

## ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలి



ఉలవపాడు, ఫిబ్రవరి5, ప్రభాతవార్త : పంచాయతీ పన్నులు సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్దికి తోడ్పడాలని ఉలవపాడు పంచాయతీ కార్యదర్శి వీరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పన్ను, కొళాయి పన్ను, షాపు లైసెన్స్ ఫీజులు పంచాయతీకి చెల్లించాల్సిన ఇతర బిల్లులు వెంటనే బిల్ కలెక్టర్‌కి చెల్లించి తగిన రసీదులు పొందాలని తెలిపారు. బిల్లులు సకాలంలో చెల్లించని వారికి ఆలస్య రుసుము విధించడం జరుగుతుందని అన్నారు.

## పొలం పిలుస్తోంది



**ఉలవపాడు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** మండలంలోని ఆత్మకూరు గ్రామంలో మండల వ్యవసాయశాఖ అధికారిణి తిరుమల జ్యోతి, గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్ షరీపుద్దిన్ పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని రైతులు విధిగా ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని చెప్పారు. వరి రైతులు మెడ విరుపు తెల్లకంకి రాకుండా తీసు కోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. పెసంలో మూడు తెగుళ్ల, లద్దె పురుగు నివారణ గురించి తెలిపారు.

## కుష్టు వ్యాధి నివారణపై విద్యార్థులకు అవగాహన



**విజయమూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** వింజమూరు ఉన్నత బాలుర హైస్కూల్ ప్రాంగణంలో కుష్టు వ్యాధి నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ పారా మెడికల్ అధికారి మోహన్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 26నుండి ఫిబ్రవరి 13వరకు ఈ సర్వే జరుగుతుందని, కుష్టు వ్యాధి సర్వేను బలోపేతం చేయడంలో, ప్రజలకు అవగాహన కల్పించడంలో అందరూ భాగస్వామి కావాలని ఆయన కోరారు. తొలి దశలోనే ఈ వ్యాధి కారకాన్ని అరికట్టే విధంగా వైద్య సిబ్బంది గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. వ్యాధి సోకిన వ్యక్తుల శరీర భాగాలపై మచ్చలు ఏర్పడడం, స్పర్శ కోల్పోవడం వంటివి కనపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాలకొండయ్య, వైద్య సిబ్బంది, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటరెడ్డి, గురవయ్య, ఆశా కార్యకర్తలు అరుణ, కృష్ణకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హుండీ చోరీ నిందుతల అరెస్ట్



**మర్రిపాడు, ఫిబ్రవరి5, ప్రభాతవార్త:** దేవాలయంలో దొంగతనం చేసిన కేసులో నిందితులను బుధవారం మర్రిపాడు ఎస్ఐ కె.శ్రీనివాసరావ్ అరెస్ట్ చేశారు. వారి నుండి 8వేల రూపాయల నగదును, ప్యాసన్ ప్రో మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశల మేరకు డియస్‌పి వేణుగోపాల్ పర్యవేక్షణలో ఆత్మకూరుసిఐ జి.గంగాధర్‌రావ్ సూచనల మేరకు మర్రిపాడు ఎస్ఐ కె.శ్రీనివాసరావ్ తన సిబ్బందితో మండలంలోని చుంచులూరు కూడలి వద్ద నిందితులను అరెస్ట్ చేశారు. నిందితులు కడపజిల్లాకు చెందిన పోరుమామిళ్ళ మండలం అకల్లకొండ్డిపల్లి కి చెందిన దాసరిపల్లి పోలయ్య,ప్రకాశం జిల్లా ఆరవీడుకు చెందిన షేక్ లాల్‌బాషాలని తెలిపారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆత్మకూరు సిఐ గంగాధర్ మర్రిపాడు ఎస్ఐ శ్రీనివాసరావ్‌ను, పోలీస్ సిబ్బందిని అభినందించారు. ఈకార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏటిఎం పనిచేయక ఇక్కట్లు




**బిట్రగుంట ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన బోగోలు లోని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటిఎం గత 15 రోజుల నుండి పనిచేయకపోవడంతో నగదు డ్రా చేసుకునేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నగదు అత్యవసర సమయాలలో వారి ఆవేదన అంతాఇంతా కాదు. వినియోగదారులు ఈ విషయం పైన బ్యాంకు అధికారులు దృష్టికి తీసుకోని వెళ్ళిన ఫలితం కనపడలేదు. ఇకనైనా బ్యాంకు ఉన్నతధికారులు స్పందించి ప్రజలకు ఏటిఎం సేవలు అందుబాటులో ఉండేవిదంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఉపాధిహామీ కూలీలకు ఎక్కువ పనిదినాలు కల్పించండి



**బిట్రగుంట ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** మండలంలోని క్షేత్ర సహాయకులు ఉపాధికూలీలకు వీలైంత ఎక్కువ పనిదినాలు కల్పించాలని ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం ఫీల్డ్‌అసిస్టెంట్లను ఆదేశించారు. మండలపరిషత్ కార్యాలయం లో బుధవారం ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూలీలకు కనీసవేతనం రోజుకు 300 అందేలా చూడాల న్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన పనులు వారికి కల్పించాలన్నారు. ఈ సమావేశం లో ఎపిఓ శ్రీనివాసులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కేంద్రాలలో ఈసిసిఈడే



జలదంకి, ఫిబ్రవరి5, ప్రభాతవార్త: జలదంకి మండలంలోని గట్టుపల్లి మెయిన్, ఎస్‌సి, జువ్విచెట్టుపాళెం ఎస్‌సి,ఎస్‌టి మిని అంగన్‌వాడీ కేంద్రాలలో బుదవారం ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ డేను ఘనంగ నిర్వహించారు .ఈసందర్భంగ చిన్నారులకు బరువులు, ఎత్తు కొలతలు చేపట్టి బాలింతలు, గర్భవతులకు దీనిపై సమగ్ర అవగాహన కల్పిం చారు.అంగన్‌వాడిలలో అందించే పౌష్టికాహారం తదితరాలగూర్చి వివరించారు. తల్లి,పిల్లలకు ఏమికావాలో ఎలాంటి ఆటలు నేర్పించాలో తెలియజేశారు.అలాగే ప్రీస్కూల్ యాక్టివిటీస్ గురించి తెలిపారు.పిల్లల సంరక్షణ,ముందస్తు అభ్యాసం మరియు అభివృద్ధి అంగన్‌వాడిలలో సమగ్రంగ చేపట్టడం జరుగుతుందని కావున పిల్లలను ప్రతిరోజు సెంటర్‌లకు పంపించి వారి ఎదుగుదలకు తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో వర్కర్లు కె రాజేశ్వరి,డి సునీతాకుమారి,జి అరుణ,రాజకుమారి ఆయాలు,తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.

## స్టాక్ రిజిస్టర్ తప్పక ఉండాలి



**కోవూరు,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** రైతులకు ఎరువులు , పురుగుమందులు వ్యవసాయంకు సంబంధించిన వాటిని పంపిణీ చేస్తున్న ఎరువుల దుకాణాల యాజమానులు తప్పనిసరిగా స్టాక్ రిజిస్టర్, స్టాక్ బోర్డును తప్పక ఏర్పాటు చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు మారుతీదేవి అన్నారు. కోవూరులోని పలు ఎరువుల దుకాణాలను సొసైటీ భవనాన్ని బుధ వారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే విక్రయాలు చేపట్టాలన్నారు. ఎక్కడైనా రైతుల నుంచి ఎరువులు అధికంగా అమ్మారని ఫిర్యాదులు వస్తే అటువంటి వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ పరిశీలనలో ఆమె వెంట మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, రైతులు ఉన్నారు.

## మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ శివప్రసాద్‌రెడ్డికి ఘనసత్కారం



**కావలి, ఫిబ్రవరి05 ప్రభాతవార్త :** కావలి మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాది పివి.శివప్రసాద్‌రెడ్డిని బుధవారం బిసి నాయకులు ఘనంగా సత్కరించారు. కావలి పట్టణం కోర్టువీధిలో ఉన్న లాయర్ శివప్రసాద్‌రెడ్డి కార్యాలయంలో బిసి నేతలు దుశ్శాలువాలతో సత్కరించి పూల బొకేలు అందచేసి అభినందించారు. ఈ సందర్భంగా కావలి నియోజకవర్గ బిసి సంక్షేమసంఘం అధ్యక్షులు పంది పెనుగొండయ్యగౌడ్ మాట్లాడుతూ కావలి మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ లాయర్‌గా పివి.శివప్రసాద్‌రెడ్డికి రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. లాయర్ శివప్రసాద్‌రెడ్డికి మరెన్నో ఉన్నత పదవులు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షులు వట్టికాళ్ల సుధీర్‌కుమార్‌యాదవ్, నెల్లూరుజిల్లా వాల్మీకిసంఘం ప్రధానకార్యదర్శి బిసి కోటయ్య, రాష్ట్ర బిసి ఐక్యతభవన్ గౌరవఅధ్యక్షులు పురిటి గోవిందు, పి.గౌతమ్‌రెడ్డి, తదితరులు పాల్గొని ఆయనకు అభినందనలు తెలిపారు.

## కోడిపందాల స్థావరాలపై రూరల్‌పోలీసులు దాడులు

## ఒక కోడిపుంజు... 3,200ల నగదు స్వాధీనం

**కావలి, ఫిబ్రవరి05 ప్రభాతవార్త :** కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి.రాజేశ్వరరావు ఆదేశాలమేరకు కావలి రూరల్ ఎస్ఐ తిరుమలరెడ్డి సిబ్బందితో బుధవారం కోడిపందాల స్థావరంపై ఆకస్మికదాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఒక కోడిపుంజు, 3,200ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తిరుమలరెడ్డి తెలిపారు. కావలి రూరల్‌మండలం చినరాముడుపాలెం గ్రామంలోని ఖాళీప్రదేశంలో ఇద్దరు కోడిపందాలు ఆడుతున్నారని ఎస్ఐ తెలిపారు. వారిపై కేసునమోదు చేశారన్నారు. ఈ సందర్భంగా రూరల్ సిఐ రాజేశ్వరరావు మాట్లాడుతూ కావలి ప్రాంతంలోని గ్రామాలలో పేకాట, కోడిపందాలు ఆడుతున్నట్లు, గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం ఉంటే పోలీసులకు తెలియచేయాలని ఆయన కోరారు.

## ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలంపాట



**కావలి, ఫిబ్రవరి05 ప్రభాతవార్త :** కావలి పట్టణ ప్రొహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయంలో బుధవారం పలువాహనాలను వేలంపాట వేయడం జరిగిందని 30,960 రూపాయలకు అమ్మినట్లు కావలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ ఎస్.శ్రీ నివాసులు తెలిపారు. వివిధ కేసుల్లో సీజ్ చేసిన నాలుగు ద్విచక్ర, త్రిచక్ర వాహనాలను డిప్యూటి కమీషనర్ టి.శ్రీనివాసరావు, డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ ఎ.శ్రీనివాసులునాయుడు ఆదేశాల మేరకు ఈ వేలంపాట నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరమీద ఎక్కువధరకు పాటను పాడుకున్నవారికి వాహనాలను ఖరారుచేసి వారిద్వారా ఖజానాకు చలానారూపంలో చెల్లించడం జరిగిందని తెలిపారు.

## ఏటూరులో పొలం పిలుస్తొంది




**చేజర్ల ఫిబ్రవరి5 ప్రభావార్త :** చేజర్ల మండలం ఏటూరు గ్రామంలో పొలం పిలుస్తొంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి శశిదర్ ఆద్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈకా ర్యక్రమంలో ఎలుకల వలన వరిపంటలో చాలా నష్టం జరుగుతుందని తెలిపారు.దీని నివారణకు సామూహిక ఎలుకల నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రభుత్వం ఉచితంగా బ్రోమోడైలీన్ మందును రైతులకు ఇస్తుందని తెలియజేశారు. ఎలుకలు మందు వరిపైరులో ఎలా పెట్టాలో అవగాహన కల్పించారు. అలాగే రైతులు వేసిన పంటలన్నింటికి ఈక్రాప్ నమోదు చేయించుకోవాలి అని తెలిపారు. రైతులు ధాన్యం అమ్ముకోవాలంటే తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని తెలిపారు.వరి పంట పై వచ్చే తెగుళ్ల పై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## చెత్త నుండి సంపద కేంద్రాలు అందుబాటులోకి తీసుకురావాలని



**ఉదయగిరి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని చెత్త నుండి సంపద కేంద్రాలు ఫిబ్రవరి 15వ తేదీ లోగా ఉదయగిరి మండలంలో చెత్త నుండి సంపద కేంద్రాలు అందుబాటులోకి తీసుకు రావాలని ఆత్మకూరు పంచాయతీ డీఎల్‌డీఓ నారాయణ తెలిపారు. బుధవారం ఉదయగిరి పంచాయతీ కార్యాలయంలో మండల పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పంచాయతీల రికార్డులను తనిఖీ చేశారు. ఇంటి పన్ను ల వసూళ్లలో నిర్లక్ష్యం వహించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.

## ఉదయగిరి మండలంలో రుణాలు పొందేందుకు దరఖాస్తులు ఆహ్వానం



**ఉదయగిరి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి మండల పరిధిలోని పలు కార్పొరేషన్‌లో సంబంధించి సబ్సిడీ రుణాలు పొందేందుకు లబ్ధిదారుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీఓ అప్పాజీ ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు కులాలకు సంబంధించి అర్హులైన వారు ఫిబ్రవరి 7వ తేదీ లోగా ఏపీఓబీఎంఎంఎస్ ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఫిబ్రవరి 11వ తేదీ వరకు దరఖాస్తులు పరిశీలించి అర్హులైన వారికి 14వ తేదీ లోగా లబ్ధిదారులు ఎంపిక చేస్తామన్నారు.

## బడ్జెట్ కేటాయింపులపై పోస్టుకార్డుద్వారా ప్రధానికి యువమోర్చ ధన్యవాదాలు



**కావలి, ఫిబ్రవరి05 ప్రభాతావార్త :** బడ్జెట్ కేటాయింపులపై పోస్టుకార్డుద్వారా ప్రధాని మోడికి బిజెపి కావలి పట్టణ ఒకటవ అద్యక్షుడు మంద కిరణ్‌కుమార్ అద్యక్షతన యువమోర్చ ఆధ్వర్యంలో ధన్యవాదాలు తెలుపుతూ పోస్టుకార్డు పంపారు. బుధవారం బిజెపి పార్టీ కార్యా లయంలోపోస్టుకార్డులు పంపే కార్యక్రమం నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, జిల్లా టెలికాం అడ్వైజరి కమిటిసభ్యులు కుట్టు బోయిన బ్రహ్మానందం మాట్లాడారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పన్నెండు లక్షల పన్ను మినహా యింపు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అన్ని ప్రాంతాలను అనుసంధానం చేసే విధంగా 120 కొత్త విమానా శ్రయాలకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఎంఎస్‌ఎం ఈ పరిశ్రమలకు 5కోట్ల నుండి 10 కోట్లకు పెం చడం జరిగిందన్నారు. పోలవరం ప్రాజెక్టుకు 5936 కోట్లు, విశాఖస్టీల్‌కు 3295 కోట్లు, విశాఖ పోర్టుకు 730 కోట్లు, జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్‌కు 186 కోట్లు, ఎ.పి ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి 162 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎ.పిలో రోడ్లు, వంతెనల ప్రాజెక్టుకు 240 కోట్లు కేటాయించడం జరి గిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీగా కేటాయింపులు చేసిన కేంద్రప్రభుత్వానికి, భారతప్రధాని నరేం ద్రమోడికి, ఆర్ధికమంత్రి నిర్మలసీతారామన్‌కు కావలి పట్టణ యువమోర్చద్వారా ధన్యవాదాలు తెలిపా రన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధానకార్యదర్శి కూరాకుల సవీంద్ర, కోడూరు మురళికృష్ణ, తూమాటి తిరుపతిస్వామి, యువమోర్చ ప్రధానకార్యదర్శి దేవుండ్ల రాకేష్, గుడిపల్లి ప్రసన్నకుమార్, ఇన్నమూరు సుబ్రహ్మణ్యం, నెల్లూరు సుభాష్, షేక్.మస్తాన్, మేదరమెట్ల మణిదీప్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## ఖాజావలికి ఆదాల పరామర్శ



**CHANGE OF NAME**
I, REVUNURI SRINIVASA REDDY (Old Name), S/o. REVUNURI RAMALINGA REDDY, Resident of Kottur, Vinjamuru Mandal, Vinjamuru, Nellore, Andhra Pradesh - 524228, I have changed my name from REVUNURI SRINIVASA REDDY (Old Name) to REVUNURI SRINIVASULU REDDY as per affidavit dated 05-02-2025 before public Notary, ONGOLE.

**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డిగారు నోడ మాజీ డైరెక్టర్ షేక్ ఖాజావలిని పరామర్శించారు. ఇటీవల మాజీ డైరెక్టర్ షేక్ ఖాజావలి సతీమణి కాలం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం నెల్లూరు నగరంలోని బాలాజీ నగర్ మసీద్ సెంటర్లోని ఖాజావలి నివాసంలో ఆయనను మాజీ ఎంపీ ఆదాల పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. షేక్ ఖాజావలని పరామ ర్శించిన వారిలో నెల్లూరు విజయ డైయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, ఏపీ స్టేట్ ఎమ్మెల్సీ మాజీ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, మాజీ హౌసింగ్ బోర్డు డైరెక్టర్ సిహెచ్ హరిబాబు యాదవ్, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, పార్టీ నాయకులు కొండేటి నరసింహారావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా నాయకురాలు కల్లూరు లక్ష్మిరెడ్డి, వైసిపి ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ మొయినుద్దీన్, బెల్లంకొండ వెంకయ్య, నాని తదితరులు ఉన్నారు.

## ఏ రాజ్యాంగంలో రాస్తున్నారు రూప్ కుమార్ - వైసీపీ విప్ నాగార్జున



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో టిడిపి నేతలు రాజ్యాంగాన్ని అపహాస్యం చేసి ప్రజల దృష్టిలో నవ్వుల పాలయ్యారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన అధ్యక్షులు ఊటుకూరు నాగార్జున ఏదేవా చేశారు. నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ కార్యాలయంలో వైసీపీ జిల్లా యువజన అధ్యక్షులు కార్పొరేటర్ నాగార్జున మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నేతలు రాజ్యాంగ విలువలను కాల రాశారని అన్నారు. అదేదో ఘనత సాధించినట్లుగా పాత్రికేయ సమావేశాలు నిర్వహించి. వారేదో ఘనకార్యం చేసినట్టు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. రాజ్యాంగంలో ఏ చట్టం ప్రకారం ఒక పార్టీలో గెలిచి.. మరో పార్టీకి వెళ్ళచ్చని రాసి ఉందో టిడిపి నేత రూప్ కుమార్ యాదవ్ చెప్పాలని అన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని వీడిన కార్పొరేటర్లు.. డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో వ్యవహరించిన తీరును.. చుసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీకి ఆకర్షితులై 40 మంది కార్పొరేటర్లు మీ పార్టీలో చేరారని రూప్ కుమార్ యాదవ్ అంటున్నారు. అయితే డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో మీ పార్టీ బీఫామ్ తో ఎందుకు పోటీ చేయలేక పోయారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కేవలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జారీ చేసిన విప్పుకు భయపడి మాత్రమే తెలుగుదేశం పార్టీ. బీఫామ్ ఇవ్వకుండా పోటీ చేసింది అన్న విషయం అందరికీ తెలుసని పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ధిక్కరించి. ఇండిపెండెంట్ అభ్యర్థికి ఓట్లు వేసిన. వారందరూ రూప్ కుమార్ యాదవ్ తో సహా.. కార్పొరేటర్లు అందరూ చట్టం ముందు దోషులుగా నిలబడి.. అనర్హత వేటుకు గురయ్యే రోజు దగ్గర్లోనే ఉందన్న విషయం గుర్తుపెట్టుకోవాలన్నారు పార్టీ పదవుల్లో ఉండగానే.. కార్పొరేటర్ల పై అనర్హత వేటు వేయించేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. అవసరమైతే న్యాయ పోరాటం కూడా చేస్తుందన్నారు. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గురించి.. రూప్ కుమార్ యాదవ్ మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. నారాయణ మంత్రిగా ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ వాళ్ల టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తే కనీసండిపాజిట్లు కూడా రాలేదన్న విషయాన్ని రూప్ కుమార్ యాదవ్ మర్చిపోయినట్టున్నారని అన్నారు. మొట్టమొదటిసారిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి.. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గెలిచి ఒక చరిత్ర సృష్టిస్తే.. దాన్ని ఓర్చుకోలేక మాట్లాడుతున్నారని అన్నారు.చట్టం మీద గౌరవం.. రాజ్యాంగం గురించి అవగాహన లేని రూప్ కుమార్ యాదవ్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్‌గా ఉండడం దురదృష్టం అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడైతే బీఫామ్ ఇచ్చి.. పోటి చేయించలేకపోయిందో అప్పుడే ఆ పార్టీ నైతికంగా ఓటమికి గురైందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో 12 మంది కార్పొరేటర్లు ఉన్నప్పటికీ.. ధైర్యంగా పోటీ చేసి.. నైతికంగా తాము విజయం సాధించామన్నారు. రాబోయే రోజుల్లో ఒక పార్టీపై గెలిచి.. రాజీనామా చేయకుండా మరో పార్టీలోకి.. వెళ్లే వారికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. న్యాయస్థానాల నుంచి తీసుకురాబోయే తీర్పు గుణపాఠంగా మారనుందని తెలిపారు.

## ఔట్‌సోర్సింగ్ కార్మికులకు వస్తువులు పంపిణి



**కావలి, ఫిబ్రవరి05 ప్రభాతవార్త :** కావలి పురపాలక సంఘ ప్రజారోగ్య విభాగంనందు ఔట్‌సోర్సింగ్ కార్మికులుగా పనిచేయుచున్నవారికి బుధవారం కావలి పురపాలకసంఘం కార్యాలయంలో వస్తువులు పంపిణి చేసినట్లు కావలి మున్సిపల్ కమీషనర్ జి. శ్రావణ్‌కుమార్ తెలిపారు. ప్రతి సంవత్సరం కార్మికులకు కొబ్బరినూనె, సబ్బులు, చెప్పులను అందచేయడం జరుగుతుందన్నారు. వాటిని ఈ ఏడాది అందచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## ఈ నెల7న మాలకొండలో వేలంపాటలు



**వలేటివారిపాలెం పిబ్రవరి 5, ప్రభాతవార్త :** ఈ నెల 7న శుక్రవారం మాలకొండలో భక్తులు సమర్పించు తల వెంట్రుకలు తోపాటు 11రకాల ఐటమ్స్‌కు బహి రంగ వేలంపాటలు నిర్వహి ంచను న్నారు. 2025-26 ఏడాదికి మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామి వారికి భక్తులు సమర్పించు కొబ్బరిచిప్పలు, వస్త్రాలు, పాలు, నెయ్యి, (టోల్‌గేట్) పార్కింగు రుసుము వసూలు చేసుకునే హక్కు తోపాటు టెంకాయలు షాపు, ఫోటోలు, అద్దములు, పూలు,నిమ్మకాయలు,పూజాసామాగ్రిల షాపు, ప్యాన్సీ స్టోర్ ,టిపిన్‌హోటళ్లు, బొమ్మల అంగళ్లు నిర్వహించుట,పాదరక్షలు మరియు సామాగ్రిని భద్రపరచు హక్కును బహిరంగవేలం వేయను న్నారు.ఆసక్తి,అర్హతగల వారు ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సినదిగా అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబందించిన విధివిదానాలను వివరించారు.పాటలో పాల్గొనే ముందు చెల్లించాల్సిన డిపాజిట్స్ చెలి ంచాల్సిఉంది. పాట ఖరారైన తరువాత సంబందిత పాటదారుడు పూర్తి మొత్తం చెల్లించాలని పేర్కొ న్నారు.పూర్తి వివరాలకు 9491000732 /9490574102 అను పోన్ నంబర్లులో సంప్రదించాల్సిందిగా సూచించారు.

## షేక్ ఇమ్రాన్‌ను పరామర్శించిన ఆదాల



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** నెల్లూరు పార్లమెంట్ నియో జకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీల కులు ఆదాల ప్రభాకర్ రెడ్డి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 2వ డివిజన్ గుడిపల్లిపాడుకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ విభాగం కార్యకర్త ఇమ్రాన్ ను పరామర్శించారు. ఇటీవల షేక్ ఇమ్రాన్ తండ్రిగారు కాలం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్య ంలో బుధవారం సాయంత్రం గుడిపల్లి పాడులోని వారి నివాసంలో ఆయనను మాజీ ఎంపీ ఆదాల పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. షేక్ ఇమ్రాన్‌ను పరామర్శించిన వారిలో నెల్లూరు విజయ డైయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, ఏపీ స్టేట్ ఎమ్మెల్సీ మాజీ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, మాజీ హౌసింగ్ బోర్డు డైరెక్టర్ సిహెచ్ హరిబాబు యాదవ్, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, పార్టీ నాయకులు కొండేటి నరసింహారావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా నాయకురాలు కల్లూరు లక్ష్మిరెడ్డి, వైసిపి ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ మొయినుద్దీన్, షేక్ సంధానీబాషా, బెల్లంకొండ వెంకయ్య, నాని తదితరులు ఉన్నారు.

## సంగం తిరమనతిప్పలో కార్డన్ సర్చ్ ఆపరేషన్





**సంగం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** జిల్లాలో అసాంఘిక కార్యకలపాల అడ్డుకట్టే ల క్ష్యంగా సంగం పరిధిలోని తిరమనతిప్పలో కార్డన్ సర్చ్ ఆపరేషన్‌ను జిల్లా ఎస్ పి కృష్ణాకాంత్ ఆదేశాల మేరకు నిర్వహించినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. ఆత్మకూరు డిఎస్‌పి వేణుగోపాల్ నేతృత్వంలో కార్డున్ సర్చ్‌ని నిర్వహించారు. ఇద్దరు సిఐలు, 6 మంది ఎస్ఐలు సిబ్బంది, స్పెషల్ పార్టీతో కలిసి సుమారు 45 మందితో ఆపరేషన్ నిర్వహించారు. సుమారు 4 వందల ఇళ్ళు తనీఖి నిర్వ హించారు. సరైన పత్రాలులేని 45బైకులు,5 ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలు, దొంగతనాల నివారణ, శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక శక్తుల ఏరివేత లక్ష్యంగా ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు డిఎస్‌పి తెలి పారు. ప్రత్యేక కార్యాచరణ ద్వారా జిల్లాలో హింసాత్మక చర్యలు అరికట్టుటకు ప్రణాళికలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు కఠిన ఆదేశాలు, అతిక్రమించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆపరేషన్ ముఖ్య ఉద్దేశం పరారిలో ఉన్న నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం,వెండి,బంగారు వంటి చోరీసొత్తు, అను మా నంగా ఉన్న రికార్డులు లేని అన్నివాహనాలు అక్రమమద్యం,ఆయుదాలు, పేలుడు పదార్థాలు ,మాదక ద్రవ్యాలు,వాటిని గుర్తించి స్వాధీన పరచుకోవడం జరుగుతుందని చెప్పారు. పెద్దఎత్తున పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వీపీఆర్‌ఆర్‌ని కలిసిన తహసీన్



**నెల్లూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త-వైద్యం** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైర క్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డిని బుధవారం నగరంలోని హరినా ధపురం వేమిరెడ్డి పట్టాభిరామి రెడ్డి నివాసంలో ఆయనని నూ తనంగా ఎన్నికైన నెల్లూరుడి ప్యూటీ మేయర్ తహసీన్ ఇం తియాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టాభిరామిరెడ్డికి ఆమె శాలువా కప్పి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తహసీన్‌కి వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సిపిడబ్ల్యుఎస్ స్కీమ్‌ను తనిఖీ చేసిన సిఇఓ



**అనుమసముద్రంపేట,ఫిబ్రవరి5,ప్రభాతవార్త:** మండలంలోని కొండమీద కొం దూరు గ్రామంలో బుధవారం సిపిడబ్ల్యుఎస్ స్కీమ్ ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో ఎంపిడిఓ తో కలిసి జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి విద్యారమ తనిఖీ చేశారు.ఏఎస్‌పేట మండలంలో 13 నివాసిత ప్రాంతాలకు మంచినీటి సౌకర్యం అందజేస్తుందని, సిపిడబ్ల్యుఎస్ స్కీమ్ పనితీరును ముఖ్య కార్యని ర్వాహణాధికారికి గ్రామీణ మంచినీటి సరఫరా ఇంజనీరింగ్ అధికారులు వివ రించారు. ఈ స్కీమ్ పనితీరును సిఇఓ విద్యారమ స్థానిక ప్రజలతో , ప్రతిని ధులతో ముఖాముఖి మాట్లాడిన తర్వాత ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం జిల్లాలో ఉన్న అన్ని సిపిడబ్ల్యుఎస్ స్కీమ్స్ తనిఖీ చేసి వాటి పనితీరును నివేదిక కోరి నందున అందులో భాగంగా ఈ స్కీమ్‌ను తనిఖీ చేశామన్నారు. ఈస్కీమ్ పరిది లోని 13నివాసిత ప్రాంతాల్లో ప్రతిరోజు తాగునీటిసరఫరా చేయాలని ఆర్‌డబ్ల్యు ఎస్ అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రెడెడ్యు, డిఇఓ మోహన్‌రావ్, ఎంపిడిఓ ప్రసన్నకుమారి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవితేజ, విస్తరణాధికారి రమేష్, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రణాళికబద్ధంగా వంద రోజుల ప్రణాళిక



**కోవూరు,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్విరాన్‌మెంట్ మేనే జ్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దినేష్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం 18వ బోర్డు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఈ వేస్ట్‌కు సంబంధించి వంద రోజుల ప్రణాళికను ఒక అజెండగా తయారు చేసి నివేదికలో అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు రావడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఈ వేస్ట్‌కు సంబంధించి తయా రు చేసిన అజెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ కృష్ణయ్య, ఎన్వీరాన్‌మెంట్ బోర్డు సీఎస్ అనంతరామ్, ఎండీ ఎస్ శరవణన్, తదితరులు ఉన్నారు.

## వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్ సన్మానించిన సచివాలయ సిబ్బంది



**బుచ్చి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** నూతనంగా బుచ్చినగరపాలక పంచాయితీ వైస్ చైర్‌పర్స న్‌గా ఎన్నికైన పఠాన్ నశ్రీన్‌ను 4 వ సచివాలయం సిబ్బంది పూల మా లలు వేసి ,శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.వైస్ చైర్‌పర్స న్‌కు వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు సచివాలయం పరిధిలోనివపలువు విషయాలు ఆమె దృష్టికి తీసుకొని వచ్చారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి



**కోవూరు,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్దులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దాల్సి న బాధ్యత అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలపై ఉందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. కోవూరు పం చాయతీ పరిధిలోని పెళ్లకూరు కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను బుధ వారం ఆయన ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ గర్భం ధాల్చినప్పటి నుంచి పుట్టిన బిడ్డ వరకు అక్కడి నుంచి 3 సం వత్సరాల వరకు ఆ ఇంటితో అంగన్‌వాడీ కార్యకర్తకు పూర్తిస్థాయిలో అవినాభావ సంబంధాలు ఉన్నాయని, బిడ్డకు 3 సంవత్సరాలు వచ్చిన తర్వాత ఎందుకు అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించరు అని వారిని ప్రశ్నించాలన్నారు. తమ కేంద్రానికి బిడ్డలను స్వయంగా ఆయా తీసుకువెళ్లి, మరలా తీసుకువచ్చి ఇంటి దగ్గర సురక్షితంగా వదిలిపెడుతుందని, దీనికి తోడు ఉదయం పాలు, బలవ ర్థకమైన కోడిగుడ్డు, ఆహారం కూడా అందిస్తున్నామని ఈ విషయాలపై తల్లి దండ్రులకు అవగాహన కల్పించేలా అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసే గుడ్డు బరువు తప్పనిసరిగా 45 నుంచి 50 గ్రాములు తప్పక ఉండాలన్నారు. ఆ విధంగా కాక 30 నుంచి 35 గ్రాములు ఉంటే అటువంటి గుడ్లను తిరిగి సంబంధిత ఏజెన్సీకి పంపాలని ఈ సందర్భంగా ఆయన ఐసీడీఎస్ అధికారులకు సూచించారు. అదేవిధంగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వస్తున్న బలవర్ధకమైన పౌష్టికాహారాలను క్రమం తప్పకుండా గర్భవతులకు, బాలింతలకు అందించాలన్నారు. స్టాక్ రిజిస్టర్, మిగతా అన్ని రిజిస్టర్లను ఎప్ప టికప్పుడు నమోదు చేసుకునేలా సంబంధిత అంగన్‌వాడీ కార్యకర్తలు చొరవ తీసుకోవాలన్నారు. సూపర్‌వైజర్లు, సీడీపీవోలు ఆకస్మిక తనిఖీలు చేపట్టి అంగ న్‌వాడీల్లో మరింత బాధ్యత పెంచేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఈ కేంద్రంలో ఉన్న చిన్నారులతో మాట్లాడి వారిచ్చిన జవాబులకు ఆ చిన్నారులను అబినందించి చాక్లెట్లు పంపిణీ చేశారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్న కోడిగుడ్లు వేయింగ్ మిషన్ ద్వారా తూకం వేయించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో తయారైన భోజనాన్ని రుచి చూసి అంగన్‌వాడీ కార్యకర్తలను ప్రత్యే కంగా అభినందించారు. ఈ కేంద్రాలు బాగున్నాయని, ఇదే విధంగా అన్ని కేం ద్రాలు ఉండేలా సంబంధిత ఐసీడీఎస్ అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రాజెక్టు డైరెక్టర్ గంగాభవాని, సీడీపీవో జ్యోతి, ఐసీ డీఎస్ సూపర్‌వైజర్ రాధిక, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

## కసిగా చదివితే.. ఫలితాలు మీ వెంటే



**కోవూరు,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** పదవ తరగతి అనేది విద్యార్థి జీవితంలో అ త్యంత కీలకమని, ఈ దశలోనే ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా కసిగా చదివితే ఫలితాలు మీ వెంటే పయనిస్తాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్‌ప్రతాప్‌రెడ్డి అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిష త్ బాలికోన్నత పాఠశాలలో బుధవారం ఆయన 9, 10వ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై వారితో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులందరూ పేదవారే అని, తల్లి దండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పరీక్షల్లో బెరుకుతనాన్ని విడనాడి నూరుశాతం ఫలితాలు సాధించాలనే తపనతో పరీక్షలు రాయాలన్నారు. చూసి కాపీ కొట్టడం వంటి వాటికి దృష్టి పోకుండా ప్రస్తుతం కేవలం పదవ తరగతి పరీక్షలకు 39 రోజులు మాత్రమే ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను ఆకళింపు చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ పాఠశాల విద్యార్థినులు జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో క్రీడా విభాగంలో మెరుగైన ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సా ధించారనే విషయం తెలుసుకుని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దేవిక, పీఈటీ వెం కటరమణమ్మ, ప్రధానోపాధ్యాయరాలు ఝాన్సీరాణిలను ప్రత్యేకంగా అభి నం దించారు. ఏఎస్‌వో అంకయ్య, సీఎస్‌డీటీ బాల కోటమ్మ, డీఎం నరసిం హరా వు, తదితరులు ఉన్నారు.

## నాయకురాలిని కాదు.. మీ సేవకురాలిని

### కోవూరులో విద్యాభివృద్ధికి కృషి చేస్తా



**కోవూరు,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌ల సా రధ్యంలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి నోచుకుంటున్నాయని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాం తిరెడ్డి తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ నేతాజీనగర్‌లో ఉన్న వైకేఆర్‌అండ్‌కే డిగ్రీ కళాశాలలో రూ.5 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు తన పట్ల చూపుతున్న అభిమానం చూస్తుంటే ప్రజాసమస్యలను మ రిం త ఉత్సాహంగా పరిష్కార దిశగా పనిచేయాలనిపిస్తుందన్నారు.ఈ కళా శాలలో అదనపు తరగతి గదులు, ఆడిటోరియం నిర్మాణానికి తమవంతుగా కృషి చేస్తామన్నారు. విద్యారంగానికి చేయూత ఇచ్చే ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో ఈ కళాశాల మరింత అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. ప్రస్తుతం సమాజంలో విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు పెంచే విద్యాబోధన అందించాలని అధ్యాపకులను కోరారు. తాను కేవలం సేవకురాలిని మాత్రమే అని.. ప్రజలపై పెత్తనం చేసే నాయకురాలిని కాదన్నారు. కళాశాల ఆంగ్ల అధ్యా పకులు హరి ప్రసాద్ రచించి .. శ్యామల రావు ఆలపించిన పాటకు విద్యార్థులు ఉత్సాహంగా కేరింతలు కొట్టారు. ఇటువంటి గేయాలను రచించిన హరిప్ర సాద్‌ను , గాయకులు శ్యామలరావును ఆమె ప్రత్యేకంగా అభి నందించారు. గేయ రచయిత హరిప్రసాద్ తమ పాట ద్వారా తాను చేయాల్సి న బాధ్యతను మరింత గుర్తు చేశారని,ఈ సందర్భంగా వారిని శాలువాతో ఘనంగా సత్క రించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు అడిగిన కోరిక మీదట వారికి యుద్ధప్రాతిపదికన ఆటలు ఆడుకునేందుకు క్రీడామైదానం సిద్ధం చేయా లని నాయకులు జెట్టి మదన్‌రెడ్డి, శ్రీనివాసులు నాయుడుకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీప్రసూన, వైస్ ప్రిన్సిపాల్ రామ్ ప్రసాద్, తహసీల్దార్ నిర్మలానందబాబా, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, పంచాయ తీరాజ్ డీఈ మోహన్‌రావు, ఏఈ పరమేశ్వర లింగం, పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, సర్పంచ్ విజయ, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, నాయకులు శివారెడ్డి, బాలరవి, సుధాకర్, సన్నపరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, జమీర్, జహంగీర్,అశోక్‌రెడ్డి, పెంచలయ్య, చిన్నయ్య,రాధాకృష్ణ,శ్రీనివాసులునాయుడు,తదితరులు ఉన్నారు. అంతకుముందు కళాశాల ప్రారంభం నుంచి కళాశాల వరకు పూల వర్షం కురిపిస్తూ ఎన్ఎస్ఎస్ ద్వారా మార్చ్ ఫాస్ట్ చేస్తూ ఎమ్మెల్యేను స్వాగతించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో చెట్లు నాటే కార్యక్రమం చేపట్టారు.

## నెల్లూరుజిల్లాకు ఆర్.పి.ఐ పార్టీ (ఎ) నేషనల్ జనరల్ సెక్రటరీ డాక్టర్ మోహన్ లాల్ పాటిల్

### జిల్లా అధ్యక్షతోపాటు రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు



**నెల్లూరు కార్పొరేషన్,ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్థాపించిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎ) నేషనల్ జనరల్ సెక్రటరీ డాక్టర్ మోహన్ లాల్ పాటిల్ పలు రాష్ట్రాల పర్యటనలో భాగంగా నెల్లూరుకు చేరుకున్నారు. బుధవారం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎ) నెల్లూరు జిల్లా అధ్యక్షులు ఎస్ కే. మాబు వారిని మర్యాదపూర్వకంగా కలిసి ఘజమాలతో ప్రత్యేకంగా ఆహ్వానించారు. అనంతరం విఆర్ సి సెంటర్ క్లాక్ టవర్ ఎదురుగా అనురాగ్ హోటల్ లో పార్టీ శ్రేణులతో సుదీర్ఘ చర్చలు జరిపినారు. ఈ సంద ర్భంగా నేషనల్ జనరల్ సెక్రటరీ డాక్టర్ మోహన్ లాల్ పాటిల్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ స్థాపించిన ఆర్ పి ఐ పార్టీ ఎస్ కే మాబు ను ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులుగా, రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తున్నామని వెల్లడిం చారు. అంబేద్కర్ స్థాపించిన పార్టీ లో పనిచేసే ప్రతి ఒక్కరూ రాజ్యాంగానికి కట్టుబడి లోబడి పని చేయాలని తెలిపారు. ముఖ్యంగా బహుజనులు దళిత ముస్లింలు నెల్లూరు పార్లమెంటు ప్రజలు రాబోయే ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా మాబును గెలిపించి పార్లమెంట్ కి పంపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఏ జిల్లాలో నైనా రాజ్యాంగానికి వ్యతిరేకంగా పనిచేసిన వ్యక్తుల భరతం పట్టాలని చెప్పి పార్టీ శ్రేణులకు సూచించారు. సౌత్ ఇండియా ప్రెసిడెంట్ పి అంజయ్య , రాష్ట్ర అధ్యక్షులు పిట్ట వరప్రసాద్ , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పందు బాలకృష్ణ , జిల్లా పార్టీ నాయకులు పాల్గొన్నారు

## కాకాణిని కలిసి బుచ్చి నగర వైసిసి నాయకులు



**బుచ్చి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం వైసిపి నగర అద్యక్షులు ఎంపికైన షేక్.షాహుల్, నియోజకర్గం మహిళా అధ్యక్షురాలుగా ఎంపికైన మోర్ల జయంతి,కౌన్సిలర్ షేక్.షకిలా బేగం, కంఠా అనంతమ్మ, కందుకూరు యానాదిరెడ్డి,,బిట్రగుంట ప్రమీలమ్మ,మోర్ల భరత్, కలువ బాల శంకర్‌రెడ్డి ,వైసిపి మండల అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి జిల్లా వైసిపి అద్యక్షులు కాకాణి గోవర్దన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపి,పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతు పార్టీని నమ్ముకొని పార్టీకోసం కృషి చేసిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని అన్నారు.

## జెండాదిబ్బలో ఉర్దూస్కూల్

### తరలించరాదంటూ ఆందోళన



**సంగం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** సంగం మండలం జెండాదిబ్బలో ఉర్దూ స్కూల్‌ను తరలించి మెయిన్ స్కూల్‌లో మెర్జి చేయరాదంటు జెండాదిబ్బ ముస్లీం కాలనీకి చెందిన మహిలు ఆందోళనకు దిగారు. గతంలో ఇక్కడ ఉన్న పాఠశాలను అన్నారెడ్డిపాళెం పాఠశాలలో మెర్జి చేశారు.ఇప్పటు ఉర్దూస్కూల్‌ని మెయిన్ స్కూల్‌లో మేర్జి చేస్తామని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం ఏమిటని వారు ప్రశ్నించారు.ఈ విషయం దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నా రాయణరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళనున్నట్లు తెలుగుదేశం నాయకులు ఫ యాజ్ తెలిపారు.

## గ్రామ వ్యవసాయ సహాయకులతో సమీక్ష



**సైదాపురం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త** స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో మండల వ్యవసాయ సహాయకులకు వ్యవసాయశాఖ అధికారిణి హైమావతి, ఏఎస్ఓ వెంకటేశ్వర్లు బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంట కోత ప్రయోగాల మీద వారికి అవగాహన కల్పించారు. అనంతరం సైదాపురం రైతు సేవ కేంద్రం పరిధిలో వ్యవసాయశాఖాధికారిణి హైమావతి పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రైతులు వేసిన వరి పంటలను పరిశీలించారు. దాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు మద్దతుధర పొందవచ్చని తెలిపారు. ముఖ్యంగా మద్దతు ధర పొందాలంటే ఈ క్రాప్,ఈకేవైసీతప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు.

## బీసీ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి

**సైదాపురం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త** మండలంలోని బీసీ, ఎస్సీ, కాపు, కమ్మ,వైశ్య యువత రుణములకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ పురు షోత్తం శివకుమార్ తెలిపారు.రుణాల కొరకు ఓబీఎంఎంఎస్ ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని, గడువు తేదీ 7-02-2025 నాటికి ముగు స్తుం దని, కనుక యువత సకాలంలో రుణాల కొరకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ ఓకేషనల్ ప్రయోగపరీక్షలు



**నెల్లూరు,ఫిబ్రవరి5 ప్రభాతవార్త-విద్య** బుధవారం జిల్లా వ్యాప్తంగా 11 పరీక్షా కేంద్రాల్లో ఇంటర్ ఓకేషనల్ విద్యార్థుల ప్రయోగపరీక్షలు ప్రారంభ మై య్యాయి. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు జరిగిన పరీక్షల్లో 284మంది విదా ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 264మంది హాజరై య్యారు. 20మంది గైర్హాజరైయ్యారు. మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు జరిగిన పరీక్షల్లో 265మంది హాజరు కావాల్సి ఉండగా 246మంది హాజరైయ్యారు. 19మంది గైర్హాజరైయా ్యరు. నగరంలోని స్థానిక జవిఆర్ఆర్ పరీక్షా కేంద్రాన్ని ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు తనిఖీచేయగా డివిఇఓ రెండు కేంద్రాలు, జిల్లా పరీక్షల నిర్వ హణ కమిటీ మరో రెండు కేంద్రాలను తనిఖీచేశారు.ఈ సందర్భంగా ఆఐఓ మాట్లాడుతు తోలిరోజు ప్రయోగపరీక్షలు ప్రాశాంతంగా ప్రారంభమైయ్యా యని, ఎటువంటి మాల్‌ప్రాక్టీసు కేసులు నమోదు కాలేదని తెలిపారు. విద్యార్థులు గైర్హా జరు కాకుండా పరీక్షలకు హాజరు కావాలని ఆయన కోరారు. అలాగే ఈనెల పదవతేదీ నుండి ఇంటర్ సైన్స్ విద్యార్థులకు ప్రయోగపరీక్షలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఇప్పటికే అన్నీ ఏర్పాట్లు పూర్తిచేయటం జరిగిందన్నారు. ప్రయోగ పరీక్షల నిర్వహణలో ఎటువంటి అవకతవకలకు పాల్పడినా క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించారు.

## 8వ డివిజన్ నాయకులతో పర్వతరెడ్డి



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త** నెల్లూరు రాంజీ నగర్ ఆఫీస్ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని 8వ డివిజన్ వై సిపి నాయకులు ఆర్ కే నగర్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు భేటీ అయ్యారు. ఈ సం దర్భంగా డివిజన్ సమస్యలపై చంద్రశేఖర్ రెడ్డితో చర్చించారు. డివిజన్‌లో పార్టీకి లభిస్తున్న ఆదరణను చంద్రశేఖర్ రెడ్డికి తెలియజేసారు. పార్టీని మరింత బ లోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.

## జిల్లాలో మైనారిటీ గురుకుల పాఠశాల ఏర్పాటుచేయాలి



**నెల్లూరు,ఫిబ్రవరి5 ప్రభాతవార్త-కలెక్టరేట్** జిల్లాలో మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలను ఏర్పాటుచేయ్యాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్.రషీద్ కోరారు. బుధవారం జిల్లా ఆవాజ్ కమిటీ ఆ ధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌ను ఆయన కార్యాలయంలో కలిసి ఈ మేర కు వితని పత్రాన్ని అందజేవారు. ఈ సందర్భంగా రషీద్ మాట్లాడుతు నాగులు అంశాలపై వినతిని ఇచ్చేందుకు జిల్లాకలెక్టర్‌ను కలవటం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న మోడల్ స్కూల్స్‌లో ఉర్దూ మీడియం పాఠశాలలను విలీనం చేయవద్దని కోరటం జరిగింద న్నారు. అలాగే ప్రతి మోడల్ స్కూల్‌లో ఇద్దరు ఉర్దూ ఉపాధ్యాయులను నియ మించాలని, ప్రస్తుతం అక్కచెరువుపాడులో ఉన్న మైనారిటీ గురుకుల పాఠశాలకు రోడ్డు వేయించాలన్నారు. భారతరత్న పురస్కార గ్రహీత డాక్టర్ జాకీర్‌హుస్సేన్ జయంతి, వర్ధంతులను ప్రభుత్వం నిర్వహించాలని, నగరంలోని జాకీర్ హుసేన్ విగ్రహ ఐలాండ్‌కు మరమ్మత్తులు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆవాజ్ నాయకులు రియాజ్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## వరికి గిట్టుబాటు ధర పై ఎమ్మెల్యే అధికారులతో సమీక్ష

### రైతు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలి

### దళారుల బారి నుంచి రైతులను కాపాడండి



**కోవూరు ఫిబ్రవరి 5, ప్రభాతవార్త** ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వి నియోగం చేసుకోండి.రైతులు ఎండించిన ప్రతి వడ్లగింజ ప్రభుత్వం కొనేలా అధి కారులు సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు నెలూ రు నగరం మాగుంటలే అవుట్ లోని విపిఆర్ నివాసంలోబుధవారం రాత్రి ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఆమె రెవెన్యూ, అగ్రికల్చర్, సివిల్ సప్లై, కో ఆపరేటివ్ శాఖలకు చెందిన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గ పరిధిలో సుమారు 60 వేల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు అవుతుందని దాదాపు 1 లక్ష 80 వేల పుట్ల ధాన్యం దిగుబడి వస్తుందన్నారు. ఫిబ్రవరి నెలాఖరు నుంచి వరి కోతలు ప్రా రంభం అవుతున్న నేపధ్యంలో అధికారులను అప్రమత్తం చేసేందుకే ఈ సమీక్ష నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం పుట్టికి ధాన్యానికి 19 వేల 720 రూపాయ లుగా ప్రకటించి వుందని అధికారులు చొరవ తీసుకొని అన్నదాతలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేయాలన్నారు. రైతులు తొందరపడి ధాన్యం దళారులకు అమ్మ వద్దని ఖరీఫ్ ,రబి 2024 25 సీజన్లు పూర్తయ్యే వరకు ధాన్యం సేకరణ జరుగుతుందన్నారు. కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా 80కి పైగా రైతు సేవా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా పలువురు వ్యవ సాయ అధికారులు ధాన్యం కొనుగోలు విషయంలోపలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు ఈ విషయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యేవారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 5 మండలాల తహసిల్దార్లు,వ్యవసాయ అధికారులు కోవూరు ఇందుకూరుపేట సహాయ వ్యవసాయ సంచాలకులు పడుగుపాడు సొసైటీ సీఈవో తోపాటు పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి ఉన్నారు

## సిఆర్‌పిఎఫ్ జవాన్ కుటుంబాన్ని పరామర్శించిన కాకర్ల



**కలిగిరి,ఫిబ్రవరి 5, ప్రభాత వార్త;** ఇటీవల ఢీల్లీలో గుండె పోటుతో మరణించిన సిఆర్ఎఫ్ జవా న్‌కుటుంబాన్ని ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ బుధ వారం పరామర్శిం చారు .కలిగిరి మండలం తెల్లపాడు గ్రామానికి చెందిన లిగుంటి వెంకట నరసయ్యఅనే వ్యక్తి ఢీల్లీలో సిర్పీఎఫ్ జవాన్‌గా విధులు నిర్వహిస్తూ గుండె పోటు రావడంతో మృతి చెందారు. అప్పట్లో ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో బుధవారం జవాన్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యు లను పరామర్శించి వారి కు టుంబాని ఓదార్చారు. అంతేగాక జవాన్ కుటుంబానికి తెలుగుదేశం ప్రభుత్వం ఎ ప్పుడూ అండగా ఉంటుందని కుటుంబానికి భరోసా కల్పించారు. ఎమ్మెల్యే వెంట కిలిగిరి మండల పార్టీ అధ్యక్షులు బిజ్జం క్రిష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.